THE ANDHRA PATRIKA, MADRAS.



పంచమ ముద్రణము
వెల రు. 4-0-0
పోస్టేజి రు. 0-9-0.
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO.

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1.

Regd. No. M. 1118 | సంపుటం 37, సంచిక నెం. 103 | వికృతి సం॥ అధికాషాఢ బ॥ ద్వాదశి బుధవారం 12-7-1950 | విడిపత్రిక వెల 1 అణా.

పంచాయతీ ఎన్నికల తగాదాల విచారణకు నేడే కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

'ఆంధ్ర, పశ్చిమబెంగాల్ వ్యవహారాలు అధిష్ఠానవర్గానికి క్లిష్టసమస్యలుగా ఉన్నవి'

గోవాలోని రాజకీయ ఖైదీల విడుదల

—(o)—

లిస్బన్ ప్రభుత్వ ఉత్తరువు ఫలితం

లిస్బన్, జూలై 10: పోర్చుగీస్ ప్రభుత్వం పోర్చుగల్ లోను, వలసరాజ్యాలలోను ఉన్న రాజకీయఖైదీల నందరినీ తుమించి విడిచి పెయ్యవలసిందని ఉత్తరువులు జారీచేసింది. ఈ ఉత్తరువు ప్రకారం గోవాలోని రాజకీయఖైదీల నందరిన విడుదలచేశారు. (ఇట్టి ఉత్తరువు జారీఅయినట్లు నిన్నటి పత్రికలోనే ప్రకటింపబడింది. పోర్చుగల్ ప్రభుత్వం ఈ ఉత్తరువు జారీచేసి అప్పుడే రెండు నెలలయింది. అయితే కోర్టుల లావాదేవీలవల్ల ఇది ఇండియాలో అమలుజరగడం కొంచెం ఆలస్యంఅయింది.

పోర్చుగల్ ప్రభుత్వ చర్య జాతీయవాదులకు సంతోషాన్నిస్తూ ఉద్దేశింపబడినదని గోవా జాతీయవాదులు అభిప్రాయ పడుతున్నారు.

కొరియా సమస్యపై ప్రభుత్వవైఖరిని నెహ్రూ సభ్యులకు వివరించే సూచన

న్యూఢిల్లీ, జులై 10: జులై 12వ తేదీన యిచ్చట మౌలానా ఆజాద్ గారి భవనములో జరుగనున్న కాంగ్రెసు కార్యవర్గచర్చలలో వివిధ రాష్ట్రములయందలి కాంగ్రెసు ఎన్నికల తగాదాలు, ముఖ్యముగా ప. బెంగాలు, ఆంధ్రదేశముల యందలి ఎన్నికల తగాదాలు ప్రాధాన్యము వహించునని అనుకొనుచున్నారు. పశ్చిమబెంగాలు ఆంధ్రదేశములలో తప్ప తక్కిన అన్ని రాష్ట్రములలోను కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నికలు దాదాపు పూర్తియైనవి.

వివిధ కాంగ్రెస్ రాష్ట్రములనుండి వచ్చిన తగాదాలలో కొన్నిటిని కాంగ్రెస్ కార్యవర్గంవారు విచారింపవచ్చును. ఎన్నికలు జరుపుటకై గత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశములో నియమింపబడియుండిన ప్రత్యేక కాంగ్రెస్ పర్యవేక్షకులు తమ అనుభవములను గూర్చియు, తాము యే రాష్ట్రములో పర్యవేక్షకులుగా నియమింపబడిరో ఆ రాష్ట్రము నందలి పరిస్థితులను గూర్చియు సభవారికి నివేదించెదరని తెలియుచున్నది. బెంగాలులో ఎన్నికలు జరుపుటకు కాంగ్రెస్ అధిష్ఠాన వర్గమువారిచే ప్రత్యేకముగా పంపబడిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు పశ్చిమబెంగాలు వ్యవహారముల విషయమై సభవారికి నివేదించును. తక్కిన యిద్దరు పర్యవేక్షకులు, అనగా శ్రీ గోకుల భాయ్ భట్, శ్రీ రామ్‌సాహేగారలు తమ నివేదికలను సభవారికి అందజేసెదరు. ఆంధ్రదేశములో ఎన్నికలను నిర్వహించుటకు శ్రీ గోకుల భాయ్ భట్‌గారు, పెప్సూ రాజస్థాన్‌లలో ఎన్నికలను నిర్వహించుటకు శ్రీ సాహేగారు నియమింపబడి యుండిరని పాఠకులకు తెలిసియే యున్నది.

ప. బెంగాలు, ఆంధ్రదేశములనుండివచ్చిన దరఖాస్తులను, విజ్ఞప్తులను, ఫిర్యాదులను ఏ. ఐ. సి. సి. కార్యాలయమువారు తరగతుల వారీగా విభజించుచుండిరి. నేడంతయువారికి ఈపనితోనే సరిపోయెను. ఆంధ్రదేశము, ప. బెంగాలు కాంగ్రెస్ అధిష్ఠానవర్గమువారికి రెండు గొప్పసమస్యలైనవని చెప్పవచ్చును. అన్ని రాష్ట్రములలోను నాసిక్ కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికలు పూర్తియైయుండగా ఈ రెండు రాష్ట్రములలోను కాంగ్రెస్‌వాదులలో వివిధ వర్గములవారు తగవులాడుకొనుచున్నారు. ఈ రెండు రాష్ట్రములలోను నాసిక్ కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నిక యింకను జరుగకపోవుట ఆశ్చర్యము కలిగించుచున్నది. ఈ రెండు రాష్ట్రములలో ఈ ఎన్నికల సందర్భమున కాంగ్రెస్‌వాదులు కోర్టులకెక్కి రి గూడను. కాంగ్రెస్ చరిత్రలో నిది యపూర్వము: కొందరు కాంగ్రెస్‌వాదులలో పొడకట్టుచున్న ఈ ధోరణి కాంగ్రెస్ అధిష్ఠానవర్గమువారికి కోపకారణమైనదని బాధ్యతగల కాంగ్రెస్ వాదులు చెప్పుచున్నారు.

జులై 12 తేదీ కాంగ్రెస్ కార్యవర్గసమావేశ కార్యక్రమ పట్టిక సమగ్రమైనదిగా నున్నది. దానిలో 20 అంశములు కలవు. సంఘటనకు సంబంధించిన విషయములు, ఇతర మామూలు విషయములుపోను, రెండు ముఖ్యవిషయములలో ఒకటి నాసిక్ కాంగ్రెస్ సమావేశ కాలనిర్ణయమునకును, రెండు

(6-వ పేజీ చూడుడు)

రత-పాకిస్థాన్ వాణిజ్య ఒడంబడిక

పరతులను కరాచీ అధికార్లు అమలు జరుపనందున మార్పుటకు ఆలోచన

న్యూఢిల్లీ, జులై 10: ఇండియా పాకిస్థాన్లు మేలో నిర్ణయించుకున్న వస్తువినిమయ కార్యక్రమం సరిగ్గా అమలుజరగటంలేదు. ఈ కార్యక్రమంలో నిర్ణయించిన తేదీల ప్రకారం ఇండియాకు ముడిజనుమును పాకిస్థాన్ సప్లయిచేయటంలేదనీ, ఒప్పందం మళ్లీ ఈసారికూడా భగ్నం అవటానికి పాకిస్థాన్ దే తప్పనీ తెలుస్తున్నది.

అసలు మొదట ఇండియా - పాకిస్థాన్లకు ఏప్రిల్ లో ఒకతాత్కాలిక ఒడంబడిక జరిగినది. కొన్ని కొన్ని వస్తువులను నిర్ణీత పరిమాణాల్లో నుండి మార్చుచేసుకోటానికి ఇండియా - పాకిస్థాన్ ప్రభుత్వాలు ఈఒడంబడికలో అంగీకరించుకున్నవి. ఈ వస్తువినిమయాన్ని కొంత ఆలస్యమైనా ఎలాగో ఒకలాగు పూర్తిచేసుకోగలందులకై మళ్లీ ఇక కొత్త కార్యక్రమం తయారుచేయబడుతుందని తెలుస్తున్నది.

తాత్కాలిక ఒప్పందంకింద కార్యక్రమం ఎలాజరుగుతున్నదీ సమీక్షించటానికి మధ్య మధ్య సమావేశాలు జరపటం ఆనవాయితీగా వస్తున్నది.

ఈసారి సమావేశాన్ని జులై 18 న కరాచీలో జరపాలని పాకిస్తాన్ ప్రభుత్వం సూచించింది. భారతప్రభుత్వం ఈ సూచనకు అంగీకారం తెలుపుతూ కరాచీకి లేఖ ప్రత్యుత్తరం పంపగలదని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో, కార్యక్రమం ఇంతవరకు ఎలా అమలుజరిగిందీ సమీక్షించి, ఇప్పటికి వస్తువినిమయం మరీ ఆలస్యం కాకుండా వీలైతే ఆగస్టులోగా పూర్తిచేయటానికి ఒక కొత్త కార్యక్రమం తయారుచేయబడుతుందనీ తెలుస్తున్నది.

ఏప్రిల్ లో జరిగిన తాత్కాలిక ఒప్పందం ప్రకారం, జులై 31 వ తేదీలోగా పాకిస్తాన్ ఇండియాకు 40 లక్షల మణుగుల ముడి జనుమును సప్లై చేయవలసి ఉంది. కాని మే మాసాంతంవరకు ఇండియా కు జనుమేమీ అందనేలేదు. ఈ పరిస్థితిలో మే నెలాఖరున ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాల ప్రతినిధులు సమావేశమై ఒక కొత్త కార్యక్రమాన్ని తయారుచేశారు. మిగిలిన రెండుమాసాల్లోగా అంటే జూలైలోగా కొన్ని సమాన కాయిదాలమీద దిగబడియున్న సరుకును

(6 వ పేజీ చూడుడు)

ఫీల్డ్ మార్షల్ స్లిం

కరాచి, జులై 10: బ్రిటిష్ యుద్ధకార్యాలయ ప్రధానోద్యోగి, ఫీల్డు మార్షల్ స్లిం. ఢిల్లీ నుంచి విమానంలో యిచ్చట కిక్కడికి వచ్చారు. ఇక్కడినుంచి బయలుదేరి ఇంగ్లాండ్ కి వెడతాడు.

చోచివాన్ సమీపంగా భయంకర సంగ్రామం



చించాన్‌పద్ద రెండు ఉత్తర కొరియా సైనికదళాలనిర్మూలన

చుంగ్‌జూ కమ్యూనిస్టువశమైనట్లు మెకార్థర్ కార్యాలయ ప్రకటన

టోక్యో, జులై 11: ఉత్తరకొరియన్ మూడవపటాలపు ధాటికి ఆగలేక, అమెరికన్ సేనలు నేడు మళ్లీ టేజాన్ దిశగా వెనక్కు మరలినవి. నిన్న రాత్రినుంచీ జరిగిన భయంకర పోరాటంలో అమెరికన్లు కొరియన్లకు అన్నివిధాలా తీసికట్టయిపోయి వెనక్కి తగ్గారని పి. టి. ఐ.—రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు. అమెరికన్ టాంకులకు కొరియన్ టాంకులు నాలుగు రెట్లు, సైనికులకు కొరియన్ సైనికులు అయిదు రెట్లు పోరాడారని తెలుస్తున్నది.

అమెరికన్ అగ్రదళం ఒకటి వెనక్కు వెళ్లటానికి ఉన్న రోడ్డును కమ్యూనిస్టు తుపాకులు తీవ్రమైన అగ్నివర్షంలో ముంచెత్తటంవల్ల చాలా ఎక్కువగా నష్టపడినదని ఆ విలేఖరి తెలియజేశాడు.

నేటి ఉదయం అమెరికన్ సేనలు కొరియన్లను చోచివాన్ దగ్గర నిలవేయాలని తీవ్రంగా పోరాడినవి. చోచివాన్ చాలా ముఖ్యమైన రోడ్డు, రైలుకూడలి.

ఈ ప్రధాన రంగానికి ఈశాన్యంగా చించాన్ - ఉంసాన్ - చుంగ్జూ రంగంలో దక్షిణకొరియన్ సేనలు కమ్యూనిస్టుల 2 వ 15 వ పటాలాల ధాటికి తట్టుకోలేక వెనక్కి తగ్గిపోతున్నవి.

రంగానికి 25 మైళ్లు తూర్పున కమ్యూనిస్టుల 5 వ పటాలం కాడేరీ పట్టణందగ్గర దక్షిణ కొరియన్లతో పోరాడుతున్నది. కాడేరీ ముఖ్య కీలకపట్టణమయిన టాన్యాంగుకు ఉత్తరంగా 10 మైళ్ళలో ఉన్నది.

కమ్యూనిస్టులు ఉన్సాన్, చుంగ్జూ, టాన్యాంగులను పట్టుకుంటే తూర్పువడమరలుగా ఈమూడు పట్టణాలను కలిపే ముఖ్య రైలు మార్గం వాళ్ళ స్వాధీనం కాగలదు.

అమెరికన్ విమానాలు తమ సేనలకు సహాయంగా పనిచేస్తున్నవికాని వాతావరణం సరిగా లేనందువల్ల అది చాల పరిమితంగా ఉన్నది.

నిన్న ఉత్తరకొరియన్ విమానాలు మూడు రంగంలో కనిపించినవని అమెరికన్ వైమానికదళ కార్యాలయం ప్రకటించింది.

అమెరికా సప్లయి చిక్కులు

అమెరికన్ అగ్రదళాలకు సప్లయి లందింపటం అంతకంతకూ కష్టమయి పోతున్నది. అసలే పూర్తిగా గుంటలుపడి చెడిపోయిన దక్షిణ కొరియారోడ్లు వానదెబ్బకూ, బురదను అమెరికన్ ట్రక్కుల తొక్కిడితో బాడువలయి పోయినవి. యుద్ధరంగంనుంచి ఇప్పుడే వచ్చిన ఒక విలేఖరి ఈ విషయమై వర్ణిస్తూ రోడ్డుకు రెండు పక్కలా బురదలో జారి బోల్తాకొట్టిన అమెరికన్ ట్రక్కులు, జీప్‌లు కనిపిస్తున్నవని తెలియజేశాడు.

ఇంతకు ముందు అమెరికన్ సైనిక వర్గాలు పోరాటం తీవ్రంగా జరుగుతున్నదనీ, ముస్తు

ఉత్తర కొరియాపై 3 వందల విమానాల అగ్నివర్షం

టోకియో, జులై 11: నిన్నటిరోజున 8 వందల అమెరికా ఆస్ట్రేలియా విమానాలు ఉత్తర కొరియా పశ్చిమభాగంపై గర్జిస్తూ బ్రహ్మాండంగా అగ్నివర్షం కురిపించాయి. యుద్ధం ప్రారంభించినది. మొదలు ఇంతటి విమానదాడి జరగలేదని జనరల్ మెకార్థర్ సైనిక కార్యాలయం ప్రకటించింది. ఈ విమానాలు చాలావరకు సేవూల్ మొదలుకొని యుద్ధరంగంవరకు ఉన్న ప్రధాన రహదారి కేంద్రాలన్నిటిపైనా బాంబులు కురిపించాయి. ఆస్ట్రేలియా విమానాలు చాంగ్జూకు వాయవ్యంగా 20 మైళ్ల దూరంలో ఉన్న ఒక ముఖ్యమైన వంతెనను ధ్వంసం చేశాయి. కొన్ని విమానాలు ప్యోంగ్ టేక్, చోనాన్ ప్రాంతాల్లోగల రైల్వేవంతెన లన్నిటినీ పిండిపిండి చేసాయి. ఇవి ముఖ్యమైన రోడ్డు వంతెనలనుకూడా ధ్వంసం చేశాయి.

అయిదవ అమెరికా విమానదళానికి సంబంధించిన కొన్ని జెట్ విమానాలు 3 వందల దాడులుచేసిన కమ్యూనిష్టుసైన్యాలనుసరఫరాలనుచూర్ణంచేశాయిముస్తాంగ్ విమానం ఒకటి బ్రహ్మాండమైన మందుగుండు గిడ్డంగిని తగలబెట్టి వేశాయని తెలుస్తున్నది. తిరిగి వచ్చిన చోదకులు కొంతమంది 5 వందల పౌనుల బరువుగల బాంబులను వేశాయనీ, అవి పేలడంవల్ల బయలుదేరిన గాలి శక్తికి 2 వేల 5 వందల అడుగుల ఎత్తున ఉన్న విమానాలు కూడా చలించిపోయాయనీ అన్నారు.

ఇంకా 20 వేల మంది సైనికులు కావాలి

20 వేల మంది సైనికులు సాధ్యమైనంత త్వరలో కావాలని అమెరికా రక్షణశాఖ నేడు విజ్ఞప్తి చేసింది. నిర్బంధ సైనికసేవ పథకంకింద ఈ సైనికులు సమకూర్చ బడతారు. ఈ కొత్తగా చేరిన వారికి 60 రోజులు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది.

చోనాన్ రంగంలో మరొక పెద్ద దాడికి కమ్యూనిస్టు సన్నాహాలు

టేగూ పట్టణానికి కూడా తూర్పునుంచి ప్రమాదం

టోక్యో, జులై 10: చోనాన్ రంగంలో కమ్యూనిస్టులు మరొక పెద్ద దాడి జరిపే సూచనలు కనిపిస్తున్నవని జనరల్ మెకార్థర్ కార్యాలయం నేటిరాత్రి ప్రకటించింది. చోనాన్-చోచివాన్ ప్రాంతంలో రాత్రి దాడుల ఉధృతం తాత్కాలికంగా కొంచం తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికీ, కొరియన్లు అదనపు బలాలను తీసుకుని రావటం, గస్తీ చర్యలను జరపటం ఎక్కువగానే సాగిస్తున్నారని ఆ ప్రకటన తెలియజేస్తున్నది. సూచన లన్నిటినీబట్టి ఒక పెద్ద దాడి తప్పనట్లు తెలుస్తున్నది.

చోచివాన్ ఆగ్నేయ కొరియా సింహద్వారమూ, పర్వత మార్గాలకు ముఖద్వారమూ దక్షిణ కొరియా తాత్కాలిక రాజధానీ అయిన టేజాన్‌కి 20 మైళ్ల దూరంలో వున్నది. ఇక్కడ కొరియన్ల మూడవ పటాలం అమెరికన్లమీద గట్టి దెబ్బ తీస్తున్నది.

చోనాన్‌కి దక్షిణంగా కొరియన్ టాంకులు, పదాతులు కలిసి మరొక అమెరికన్ పటాలాన్ని చుట్టుముట్టినవి. ఈ పటాలానికి కొత్తగా రంగంలోకి దిగినటాంకుల దుద్దతు కూడా ఉన్నది. కాని 'సమహేంద్ర తిక్తకాయస్వాహా' అన్నట్లు ఆ పటాలంతోపాటుగా, కొత్తగా వచ్చినటాంకులు కూడా కొరియన్ల చక్రబంధంలో చిక్కుకుని పోయినవి.

ఈ రంగంలో అమెరికన్ పటాలాన్ని కొరియన్లు ఉచ్చులో దిగింపటం మూడు రోజుల వ్యవధిలో ఇది రెండవసారి. మొన్న చిక్కుపడ్డ పటాలం స్వల్పనష్టాలతో తప్పిం

(6 వ పేజీ చూడుడు)

ఒక్కరోజులో 65 కమ్యూనిస్టుటాంకులు ధ్వంసం

టోక్యో, జులై 11: నిన్న అమెరికన్ వైమానికదళం 65 ఉత్తర కొరియన్ టాంకులను నాశనం చేసినవని జనరల్ మెకార్థర్ కార్యాలయం నేడొక ప్రకటనలో తెలియజేసింది. వాతావరణ పరిస్థితులు నిన్న అనుకూలంగా ఉన్నవనీ, అదేదాడిలో 190 ట్రక్కులను కూడా నాశనం చేసినవనీ, ఉత్తర కొరియన్ సేనలమీద చాల గట్టి దెబ్బలు తీయబడ్డవనీ ఆ ప్రకటన వివరించింది.

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్యను తిరిగి సమితి సర్వసభ్యసమావేశం చర్చించాలి

న్యూయార్కు, జులై 10: దక్షిణ ఆఫ్రికా భారతీయుల సమస్య వచ్చే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో చర్చనీయాంశంగా కార్యప్రణాళికలో చేర్చవలసిందని భారతప్రభుత్వ ప్రతినిధి ఐక్యరాజ్య సమితి కార్యదర్శి ట్రిగ్వీలీకి ఈవేళ ప్రతిపాదన చేశాడు.

దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం వర్గప్రాంతాల బిల్లును శాసనం చేయించిన కారణంగా, ఈ సమస్య తిరిగీ జనరల్ అసెంబ్లీకి నివేదించవలసి వచ్చింది. రౌండుటేబుల్ సమావేశంలో ఏవిషయాలమీద చర్చజరిపి రాజీచేసుకోవాలనుకున్నారో, ఆ విషయాలను గురించి దక్షిణాఫ్రికా ప్రభుత్వం తనకు తానై తొందరపడి ఒక నిర్ణయానికి వచ్చి ఈ బిల్లును అమలు జరిపింది గనుక ఇక మళ్ళీ రౌండుటేబులు సమావేశం జరిపి ప్రయోజనం లేదని భారతప్రభుత్వం అభిప్రాయపడింది.

పశ్చిమజర్మనీరాష్ట్రఎన్నికలలో మితవాదపక్షాల విజయం

కీల్, జులై 10: పశ్చిమజర్మనీ కంతకూ వేదరాష్ట్రమైన ష్లెస్విగ్-హోల్‌స్టయిన్‌లో నిన్న జరిగిన ఎన్నికలలో క్రిస్టియను డెమోక్రాట్లకూ, వారి అనుయాయి పక్షాలకూ విజయం లభించింది. ప. జర్మనీ అధ్యక్షుడు డా. కాన్రాడ్ ఎడినాయర్ క్రిస్టియను డెమోక్రాటు పక్షీయుడు.

గత మూడేళ్లుగా అక్కడ అధిక స్థానాలు కలిగిఉన్న సోషల్ డెమోక్రాట్లు తమకుండిన 43 స్థానాలలో 18 మాత్రమే దక్కించుకొన్నారు. కమ్యూనిస్టులకుగాని, తీవ్రవాదులకుగాని స్థానాలు లేవు.

ఒకే పక్కన లేకుండా అటూ ఇటూ వాలుతూ పరిస్థితి సందిగ్ధంగా ఉన్నదని తెలియజేశారు.

చుంగ్‌జూ పతనం

చుంగ్‌జూ నగరం అనేకసార్లు చేతులు మారిన తరవాత చివరకి ఉత్తర కొరియన్ల వశమయినదనీ, చుంగ్‌జూ-ఉన్సాన్ రంగంలో వాళ్లు సేనలను లమీకరిస్తున్నారనీ మెకార్థర్ కార్యాలయ ప్రకటన అంగీకరించింది.

నిన్న అమెరికన్ నావికాదళం పూసాన్‌కి ఉత్తరంగా 120 మైళ్లలో ఉన్న యాంగ్జాన్ రేవు మీద కాల్పులు జరిపినదనీ ఆరంగంలో దక్షిణ కొరియన్ సేనలు కమ్యూనిస్టులను 7 మైళ్ళు వెనక్కు నెట్టిన పనీ ఆ ప్రకటన తెలుపుతున్నది.

గంటల పంచాంగం

వికృతి సం॥ అధికాషాఢ బ॥ ద్వాదశి
1950 సం॥ జూలై 12 బుధవారం
బ॥ ద్వాదశి ఉ 6-50 కో ప 1-29 వర్జ్యం ఉ 6-24 కు.

బ॥ త్రయో॥ జూలై 13 గురువారం
గు॥ త్రయోదశి ప 8-31 మృ ప 3-41 వర్జ్యం రా 12-43 ల 2-26 కు.

ఆంధ్రపత్రిక
వికృతి సం॥ అధికాషాఢ బ॥ ద్వాదశి
బుధవారం

కొరియా యుద్ధగతి

అమెరికా అధ్యక్షుడు ట్రూమన్, ఇతర సైనిక ప్రవీణులు కొరియా యుద్ధగతిని గురించి తయారు చేసుకొనిన అంచనాలు ఏవీ సరియైనవి కావని ఉత్తరకొరియను సేనలు సాధించుచున్న విజయములు నిరూపించుచున్నవి. రష్యన్ సైనిక వ్యాఖ్యాతి భావించినట్లు కొరియా యుద్ధము అమెరికా యుద్ధనిపుణుల అసమర్థతను చాటుటలేదు. అమెరికా అధికారులు ఉత్తర కొరియన్ల యుద్ధ నిర్వహణ శక్తిని, వారి ఆయుధబలమును, సరిహద్దుల వెలుపలనుండి వారికి లభింపగల సైనిక, ఆయుధ సహాయమును గ్రహింప కలిగిన ప్రారంభములోనే ఉత్తర కొరియన్ల దుర్రాక్రమణను ప్రతిఘటింపగల సాయుధసైనికదళములను, ఇతర ఆయుధపరికరములతో రణరంగమునకు పంపియుండెడివారు. 'శత్రు' బలమును గురించి పూర్తివివరములు తెలియనందున, కొరియా సైసర్గిక స్వరూప మెరిగిన సైనికదళములు హెచ్చుగ లేనందున అమెరికా రణరంగమునందలి దైనిక పరివర్తనమును బట్టి తన సంగ్రామ నిర్వహణవిధానమును, సైనిక వ్యూహమునుమార్చుకొనవలసి వచ్చుచున్నది.

ఉత్తరకొరియన్లు యుద్ధముప్రారంభించి ఇరువది రోజులైనది. ఇప్పటికిని అమెరికా సేనలు ఉత్తర కొరియా సేనల పురోగమనమును నిలువరింపలేకున్నవి. కోస్తాపై బ్రిటిష్, అమెరికన్ నౌకాదళములు నిత్యము జరుపుచున్న కాల్పులుగాని, అమెరికా వైమానికదళము రోజంత ఉత్తర కొరియా సైనిక స్థావరముల పైనను, ముందుకు సాగివచ్చుచున్న ఉత్తర కొరియా సైనికదళములపైనను జరుపుచున్న దాడులుగానీ యుద్ధగతిని మార్చలేకున్నవి. అమెరికా సైనిక ప్రవీణుల అంచనాలప్రకారము, రష్యాగాని, చైనాగాని ప్రత్యక్ష సహాయము చేయకున్న, ఉత్తర కొరియా సేనలను 38 వ అక్షాంశ రేఖ ఆవలకు తరిమివేయుటకు అధమము ఒక లక్ష సైనికులు కావలసియుండును. అమెరికానుండి ఇంతటి సైనికబలము కొరియా భూభాగమును చేరుటకు అధమము రెండు వారముల వ్యవధియైనను కావలసియుండును.

యుద్ధారంభమునకు పూర్వము ఉత్తరకొరియాకు సుశిక్షితులైన సైనికులు 95,000 మంది గలరు. వీరికి రష్యా, జపాన్ ఆయుధములు పుష్కలముగ గలవు. సూరు రష్యన్ టాంకులును, 150 విమానములును గలవు. దక్షిణకొరియాకు గల సైనిక బలము అంతమాత్రమే. వారికి గల ఆయుధములును అంత ఆధునికమైనవిగావు. కనుకనే యుద్ధము ప్రారంభమైన మొదటివారములోనే నాల్గింట మూడు వంతుల దక్షిణ కొరియా సైన్యము విచ్ఛిన్నమైపోయినది. ఇరువదిరోజులయుద్ధంలో ఉత్తరకొరియన్లు దక్షిణ కొరియాలో మూడవవంతు కంటె ఎక్కువ ప్రాంతమునే ఆక్రమించుకొనగల్గిరి. కొరియా యుద్ధమును నిర్వహించుచున్న సమితి సేనాని జనరల్ డగ్లస్ మెకార్థర్ యుద్ధపరిస్థితి అనుకూలముగ మారుచున్నదని ప్రకటించినను, ఉత్తర కొరియన్లు ముందుకు సాగుచునే యుండిరి. మొదటి ఉధృతము తగ్గినను, ఉత్తర కొరియన్లు ప్రచండ యుద్ధమునకు సన్నద్ధమగుచున్నట్లు మెక్ ఆర్థర్ కార్యాలయము మొన్న సోమవారము వెల్లడించిన వివరముల వలన స్పష్టమగుచున్నది.

వీటినిబట్టి కొరియాలో అమెరికా జరుపుచున్న "అంతర్జాతీయ పోలీసు చర్య" క్రమముగ అంతర్జాతీయ యుద్ధముగ పరిణమింపగల ప్రమాదమున్నట్లు కన్పించుచున్నది. కొరియా యుద్ధము దీర్ఘకాలము జరిగిన యుద్ధరంగము విస్తరింపగల యవకాశములు హెచ్చుచుండును. తృతీయ ప్రపంచ సంగ్రామ నివారణకు కొరియా యుద్ధము శీఘ్రముగ పరిసమాప్తమగుట అవసరము. ఇటీవలదూర ప్రాచ్యమందు పర్యటించిన అమెరికన్ పత్రికారచయిత ఆండ్రూరాత్ తెల్పినట్లు అమెరికాగాని, రష్యాగాని, ఎవరు గెలుపొందినప్పటికిని కొరియా యుద్ధము ప్రపంచ సంగ్రామమునకు దారితీయును. అమెరికా కొరియాలో దీర్ఘకాలము యుద్ధము సాగింపవలసి వచ్చినను ఫలితము ఇదేవిధముగ నుండును. ఈవారము కొరియాయుద్ధ రంగమున రాగలమార్పులు ప్రపంచ భవిష్యత్తును నిర్ధారణ చేయగలవు. ఉభయపక్షములును ప్రచండ యుద్ధమునకు సమాయత్త మగుచున్నవి. అమెరికా సేనలు ఉత్తర కొరియను సేనల పురోగమనమును ఆపక్లుంటే గాక, వానిని వెనుకకు తరిమివేయ కల్గిన రష్యా, కమ్యూనిస్టు చైనా వైఖరి వెల్లడి కావచ్చును. అపుడు భద్రతామండలి, ఇతరప్రజాస్వామిక రాజ్యములు తమ ప్రస్తుత విధానమును పునర్విచారణ చేసుకొనవలసి వచ్చును. అవి యన్నియు ఈవారపు యుద్ధగతిపైననే హెచ్చుగ ఆధారపడియుండును.

"దక్షిణ కొరియాకు పాకిస్తాను సహాయపడగలదు"

ప్రధాని లియాఖత్‌అలీఖాన్ వివరణ

వీథెన్స్, జూలై 10 పాకిస్తాను ప్రధాని లియాకతాలీఖాన్ నేడిక్కడ ప్రసంగిస్తూ, దక్షిణ కొరియా రక్షణార్థం ఐక్యరాజ్యసమితి ఎట్టి సహాయాన్నయినా చేయడానికి పాకిస్తాను సంసిద్ధంగా ఉన్నదన్నాడు.

రష్యా పాకిస్తానుల సంబంధాలు సక్రమంగా ఉన్నవనీ, రెండుదేశాలూ మధ్యరాయబార ప్రాతినిధ్యం ఉన్నదనీ ఆయన చెప్పాడు.

భారోత్కృజా రక్షణార్థం ట్రూమన్ నౌకాదళాన్ని ఏర్పరచడం గురించి పాకిస్తాను అభిప్రాయ మేమని అడుగగా, "మేము కొరియాలో ఐక్యరాజ్య చర్యనుతప్ప ఇంకేమీ బలపరచము," అన్నాడు.

లియాకతాలీ నేడే ఇక్కడికి చేరాడు. ఇక్కడ రెండురోజులుంటాడు. ఆయన నేడు గ్రీసు ప్రధాని ప్లాస్లి రాస్‌ను చూశాడు.

యెమెన్ ఇంగ్లండుల మధ్య సంప్రతింపులు

ఆగస్టు 28 న జరిగేసూచన

లండన్, జూలై 10 : ఏడెన్ గవర్నరు బ్రిగేడియర్ జనరల్ స్టువర్ట్ ఫాంపియన్ ఈ వేళ ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ యెమెన్ ఇంగ్లండుల మధ్య ఆగస్టు 28 వ తేదీని సంప్రతింపులు జరగగలవనీ వాటిలో ఇంగ్లండు యెమెన్‌ల మధ్యనున్న ప్రధానసమస్యలను గురించి పరస్పర పరిహార్దులనుగురించీ, రాయబారులవిర్పాటులనుగురించీ చర్చలు జరుగగలవనీ అన్నారు.

ఈసర్చలు లండన్‌లో జరుగుతాయి. ఈ సంప్రతింపులలో ఏడెన్ గవర్నరు కూడా పాల్గొనగలరని తెలుస్తున్నది. ఉభయదేశాల మధ్య జరిగే వర్తకాన్ని గురించి కూడా సంప్రతింపులు జరుగగలవట.

ఆ కొరియా దురాక్రమణను ఆపండి!



—శంకర్స్ వీక్లీ సౌజన్యంతో.

కాలక్షేపము

పగ అడిగించు పెంతయుపుథంబు; అది లెస్స; అడంగునే పగన్ పగ' అని తిక్కన్నగారు భారతం ఉద్యోగపర్వంలో వ్రాసియున్నారు. తిక్కన్నగారు స్వయంగా రాజకీయ వేత్తలు. 'ఇదం బ్రాహ్మణ్యం; ఇదంక్షాత్రం' అని నిత్య సంధ్యావందనాది వైదిక కర్మాలను నడిపిస్తూ, కత్తిపుచ్చుకు కదన రంగంలోకి దూకిన ఖడ్గతిక్కనకు ఈయనగారు దగ్గరిచుట్టం అనిగూడా అంటారు. అదీకాక ఆయనయే స్వయంగాతాను, వైదికాధ్యాయత పిచ్చిమెచ్చు పరతత్త్వము కొల్చెద నిష్టసిద్ధికిన అనిగూడా భారతం విరాట పర్వఅవతారికలో వ్రాసుకొన్నారు. అటువంటి తిక్కన్నగారు ముందు భారతయుద్ధాన్ని నడిపిందబలసినవారై వుండీగూడా 'అడంగునే పగన్ పగ' అంటే పగతోపగను అణచడం కష్టం అన్న తాత్పర్యాన్ని ప్రతిపాదించి ధర్మస్వరూపమూల తత్త్వాన్ని రూపించారు.

* * *

కాని ఈ ధర్మం భారతం కథలో ఎంతవరకు పట్టింది అంటే ఇంతవరకు అని చెప్పడంకష్టం. ఎందుచేతనంటే ఇంతటి ధర్మాన్ని నోటిపంట పల్కిన ధర్మరాజే ఆఖరికి 18 రోజుల యుద్ధానికి తలపడి, ద్వాపర ప్రళయానికి దారితీసాడు. అయినా ఇందులో ఒక యథార్థం మాత్రం రూపితమౌతున్నది. పగతోగాక, సామంగా సమస్యను పరిష్కరించుకుందామని చూచిన ధర్మరాజుకు అది సాధ్యంకాకపోయింది. దుర్యోధనుడు సూదిమొన మోపినంత భూమినిగూడా ఇవ్వను పొమ్మన్నాడు. అందువల్ల యుద్ధం తప్పిందికాదు. యుద్ధంతో యుద్ధాన్ని, పగతో పగను కొట్టవచ్చు వనుకుంటే, భారత యుద్ధమంతటి ప్రళయం సంభవించింది. అందు చేత పగను పగతోగాక మరోదానితోనైనా జయంపవలసినదే అంటే, అంతటి ప్రళయం వచ్చేదికాదు. అటు కౌరవులు, ఇటు పాండవులుగూడా యుద్ధానికి దిగేసరికి, అనంత జనక్షయంజరిగి, చివరికి పట్టిశ్శాలాలు తప్ప చివరికి మిగిలింది ఏమీ కనుపించలేదు. అందువల్లనే వేదవ్యాసులేమి, తిక్కన్నగారేమి 'అడంగునేపగన్ పగ' అన్న ధర్మాన్ని లోక కల్యాణార్థం ప్రతిపాదించి పోయినారు.

* * *

పగతో పగను అణుద్దామని ప్రయత్నించడంలోవున్న లోపాలను, నష్టాలనుగూడా వారు గ్రహించేవున్నారు. భారతం ఏ పేజీ త్రిప్పినా ఇవికనిపిస్తాయి. పగ అనేది ఎప్పుడూ మంచిదికాదు. అది మనుష్యునిలో సాత్విక శక్తులను చంపివేసి, తామస శక్తులను రెచ్చగొడుతుంది. మనస్సును యెప్పుడూ వక్రంగానేగాని, ఋజుమార్గంలో పడనివ్వదు. తోపానికి ప్రతిక్రియ గృహంగా చేస్తుంది. అవతలివాడు కాంతంగా వుంటేనే, వాణ్ణి యెట్లా రెచ్చగొట్టి తామసమార్గాల్లోకి యీడ్చాలా అని చూస్తూవుంటుంది. పాములాగా బుసలు కొడుతూ వెంటబడి, అవతలివనిషిని కరిచి, ఆవిషంతో వాడు చస్తేనేగాని దానికి తృప్తికల్గదు. ఒక్క మాటలో చెప్పాలంటే యీపగ అనేది మనుష్యుణ్ణి పశువరిస్తుంది. వానిలో వున్న సాత్వికశక్తిని చంపివేస్తుంది. ఇక మిగిలేది రాక్షసుడుగాని మనుష్యుడు మాత్రంకాదు.

* * *

ఐనకింటికి, ఒకవూళ్ళో ఇద్దరు అన్నదమ్ములకు ఆస్తిపంపిణీ వ్యవహారాల్లో పాట్లాట వచ్చి, ఒకరిమీద ఒకరు పగపట్టి దాకా తీసుకుపోయింది. ఈపగతో పగను కొట్టాలని ప్రయత్నించి అన్నదమ్ములిద్దరూ, ఏదో ఒక అల్పవిషయం ఆధారంగా మునసబుకోర్టు జిల్లాకోర్టు, హైకోర్టులదాకా వచ్చి, తాతి ముత్తా తేలు చచ్చి చెడి సంపాయించిన ఆస్తినంతా తగులబెట్టుకున్నారు. ఇంత తగాదాపడ్డ ఈ అన్నదమ్ములకు వచ్చిన పేచీ ఎక్కడియ్యా అంటే రుబ్బురోలుదగ్గర అని అంతా అయిపోయిన తరువాత తెలిసింది. ఆఖరికి ఆ ఇద్దరు చచ్చేదాకా ఆ ఇంటిమీద కాకి ఈ యింటిమీద వాలేంగుకు గూడా వీల్లేకపోయింది. ఏక గర్భజనితులైన వారి మధ్యనే పగ అనేది ఇంత జేస్తే, ఇతరులపట్ల దీని చిద్విలాసాలు ఎంతగా వుంటాయో చెప్ప నక్కరలేదు.

* * *

పగతో పగను అదమచూడటం అజ్ఞాన జన్యమైన విషయం కాదని, అజ్ఞాన జన్యమైన విషయమనిచెప్పడానికష్టం ఏమీలేదు. ఔమం వచ్చింది. దాన్ని ఔమంతో అణచాలని ఎవరూ చూడటంలేదు. రోగం వచ్చింది. దాన్ని రోగంతోనే చంపాలని ఎవరు చూడటంలేదు. ఆ ఔమాన్ని అరికట్టడానికి ఆహారాన్ని ఆ ప్రాంతానికి ఊరికిస్తున్నారు. రోగాన్ని కుదర్చడానికి ఏదో మందు పేస్తున్నారు. కాని పగను అణచాలన్నా, యుద్ధాన్ని పరిహరించాలన్నా, మార్గాంతరం ఎవరికి కనుపించడంలేదు. పగకు పగ విరుగుడు కానట్లే, యుద్ధానికి యుద్ధమూ విరుగుడుకాదు. కాదుపరే! ఒకరు యుద్ధం తలపెట్టినప్పుడు దాన్ని అరికట్టడం ఏలాగు అన్న ప్రశ్న వస్తుంది. అందువల్ల కొంతమంది యుద్ధానికి నుండుయుద్ధమే నంటున్నారు. కొంతమంది ఏదో పరిష్కారమార్గంలో పోవడం మంచిదంటున్నారు. ఈ రెండోనూర్గం యుద్ధం అంటే నచ్చినవాళ్ళకు నచ్చదు. యుద్ధవాది ఒక రోగి. వారికి పథ్యంరుచించదు.

* * *

చీకటిని పోగొట్టడానికి వెలుగు, అజ్ఞానాన్ని పారద్రోలడానికి జ్ఞానంకావాలని తెలుసుకొన్న మనుష్యులోకం యుద్ధానికి విరుగుడు ఏమిటో తెలుసుకోలేక పోతున్నది. పైగా యుద్ధానికి యుద్ధమే విరుగుడన్న నిర్ణయానికి ఈ లోకం వచ్చేస్తున్నది. అంటే, మానవుని అభివృద్ధికి ఈ యుద్ధం అనేది పెద్ద అవరోధం అయిపోయిందని తెలిసిపోతున్నది. హింసమీద నమ్మకం వున్నంతకాలం యుద్ధాలు తప్పవు. హింసకన్న అహింస గొప్పదన్నవిషయం లోకాని కింకా పట్టలేదు. యుద్ధమూ, హింస, అధార అధేయభావం కల్గినవి కాబట్టి, యుద్ధాన్ని పరిహరించడానికి ముందు హింసను పరిత్యజించాలి. హింసను పరిత్యజిస్తే, ఆలంబనం కాగల విషయం అహింసే కాబట్టి, అప్పుడు యుద్ధం పరిహార్యమై పోతుంది. మనుష్యునికి అభివృద్ధి సాధ్యమవుతుంది. హింసను అంటిపెట్టుకు వున్నంత కాలం మనుష్యులోకానికి అభివృద్ధిలేదు. అహింసలోకంలో అవతరించినప్పుడే మనుష్యలోకానికి నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుంది. యుద్ధాలు తొలగిపోతాయి.

ఈ వెలసుండి ఉప్పు దిగుమతుల ఆపుదల

సంవత్సరాంతంలోగాస్వయంసమృద్ధి సాధించగలమని ప్రభుత్వ నమ్మకం

మద్రాసు రాష్ట్రములో అధిక ఉత్పత్తి

న్యూఢిల్లీ, జులై 10 : ఈ నెల నుండి ఉప్పు దిగుమతులను మానివేయ భారతప్రభుత్వమువారు నిశ్చయించిరని తెలియుచున్నది. దేశములో ఉప్పుపంట ప్రోత్సాహకరముగా నుండుటవల్లను, ఉప్పు దిగుమతులను ఆపివేయవలెనని ఉప్పు సలహా సంఘంవారు సలహా నిచ్చుటచేతను ఈ నిర్ణయము జరిగినది.

ఈ సంవత్సరాంతము లోపుగా భారతదేశమునకు కావలసిన ఉప్పు భారతదేశములోనే ఉత్పత్తియగునని అధికార వర్గములవారు అంచనా వేయుచున్నారు. 1951 సం॥ అంతములోపుగా ఉప్పులో దేశము స్వయం సమృద్ధము కావలెనని లక్ష్యం పెట్టుకొనిరి. కాని అంతకుపూర్వమే లక్ష్యము సిద్ధించుచున్నది.

ఈ సంవత్సరం మొదటి 6 మాసములలో దేశములో 566 లక్షల మణుగుల ఉప్పు పండెను. గత సంవత్సరము ఈ కాలమున 476 లక్షల మణుగుల ఉప్పు పండెను. ఈ సంవత్సరం ప్రథమార్థభాగంలో పంట గత సంవత్సరం ప్రథమార్థ భాగంకంటె 100 కి 17 వంతులు హెచ్చు. రాజపుత్ర స్థానమునందలి ప్రభుత్వ ఫాక్టరీ ఉత్పత్తి 100 కి 21 వంతులు పెరిగినది. ఇతర ప్రభుత్వఫాక్టరీలలో ఉత్పత్తి 100 కి 16 వంతులు పెరిగినది. ప్రయివేటు ఫాక్టరీలఉత్పత్తి సగటున 100 కి 16 వంతులు పెరిగినది. బొంబాయిలోను, మద్రాసులోను ఉప్పుపంట 100 కి 24 వంతులు పెరిగినది. ఒరిస్సాలో మూడువంతులు పెరిగినది. తిరునాన్ కూరులో 100 కి 25 వంతులు తగ్గినది.

ప్రస్తుత అంచనాల ననుసరించి ఈ పంచత్సరం ఉప్పుపంట 650 లక్షల మణుగులుగా నుండును. ఈ సంవత్సర ప్రథమార్థభాగమున ప్రభుత్వమువారు 80 లక్షల మణుగుల ఉప్పు దిగుమతిచేసిరి. వెరసి 680 మణుగులు. తలకు 14 ఎల్. బి. చొప్పున ఉప్పులెక్కను భారతదేశమునకు కావలసిన ఉప్పు 680 లక్షలమణుగులు. మద్రాసురాష్ట్రి దక్షిణ భాగమున వానలు మామూలుకంటె కొంచెము తొందరగా ప్రారంభమైనప్పటికి ఉప్పుఉత్పత్తి సాగుచున్నది. రాబోవు సంవత్సరము ఉప్పు పంట యింకను హెచ్చి మునకు కావలసిన ఉప్పుపోను కొంత మేలురకపుఉప్పు ఎగుమతి చేయ వీలగునని అనుకొనుచున్నారు.

ఆఫీసు జవాన్లను స్వంత పనికి ఉపయోగించేవారు శిక్షార్హులు

పంజాబు ప్రభుత్వ ఉత్తర్వు

సిమ్లా, జులై 10: ప్రభుత్వ ఉద్యోగులెవరైనా, ఆఫీసు జవాన్లను, తమ యిండ్లలో స్వంతపనులకు ఉపయోగించుకొనే యెడల శిక్షార్హులగుదురని తెలుపుతూ పంజాబు ప్రభుత్వం యీవారాళ ఒకప్రకటన చేసింది.

"కాంగ్రెసు చట్టస్థాపితమగు ప్రజాసంస్థ కాదు"

కాంగ్రెసుఎన్నికల కేసులకు "రిటుఆఫ్ ప్రొహిబిషను" వర్తించదని గుంటూరు కేసుపై హైకోర్టు తీర్పు

మదరాసు, జులై 11: హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పి. రాజమన్నారు, న్యా॥ సోమసుందరం గార్లు నేడు గుంటూరు జిల్లా నుండి కాంగ్రెసు ఎన్నికలు నిలుపుచేయించమని "రిటు ఆఫ్ ప్రొహిబిషను" అర్జీ నిరాకరించుచు తీర్పుచెప్పిరి.

వారి తీర్పులో యిట్లు గలదు:- శ్రీ గద్దె నాగభూషణం రెడ్డిగారు, (చుండూరు) యడ్లపాంబయ్యగారు కాంగ్రెసు ప్రయివేటు సభ్యులనియు, కాంగ్రెసు పంచాయతీ ఎన్నికలలో వోటుచేయుటకు తమకు హక్కుగలదనియు చెప్పి, గుంటూరు జిల్లాలో పంచాయతీ ఎన్నికలు జరిపించకుండ నిలిపివేసి, కాంగ్రెసు నిర్మాణవిధానం ప్రకారం క్రొత్తగ ఓటరుల జాబితాలు సక్రమమైనవి తయారుచేయించి ఎన్నికలు జరిపింప కాంగ్రెసు అధికారులకుఉత్తరువుచేయుమనియు, లేదా ఇంకే విధమైన ఉత్తరువైన గావించి తమకు రక్షణయొసంగుమని అర్జీ దాఖలు చేసిరి. అ. భా. కాంగ్రెసు సంఘం ఉపసంఘం తరఫున గోపులభాయి భట్టు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు రంగా, జిల్లా సంఘాధ్యక్షులు ఎ. వెంకట్రామయ్య, తాలూకా సంఘాధ్యక్షుడు జి. సీతారామయ్య, సూపర్‌వైజర్ పి. చక్రవర్తి 15 మంది రిటర్నింగు ఆఫీసరులను ప్రతివాదులుగా సూచించిరి.

వాదితరఫు వాదంలో రాజ్యాంగవిధానం 226 (1) సెక్షను ఆర్టికలు ప్రకారం; యెటువంటివారికైనా అధికారులకైనా 8 వ భాగంలో చెప్పబడిన హక్కుల రక్షించుటకుగాని, యితర ప్రయోజనాలకుగాని" కోర్టువారు ఉత్తర్వు చేయవచ్చని సూచింపబడెను. ఇంగ్లీషు లాలో సూచింపబడిన రక్షణ మాత్రం యీ కేసుకి వర్తింపదని ఆ పక్షము అంగీకరించియుండెను. వారు కోరిన ప్రకారం 226 ఆర్టికలును అర్థం చేసుకుంటే రాష్ట్ర పరిపాలనా విధానమే, న్యాయ పరిపాలనావిధానమే స్థంభించిపోవును. ఆ సెక్షను అట్లర్థం చేసుకోరాదని జడ్జీ లభిప్రాయ పడిరి.

"రిటు ఆఫ్ ప్రొహిబిషను" ప్రకారం రక్షణ ఉత్తరువులు దిగువ కోర్టులకు, ట్రిబ్యునల్సుకు, చట్ట ప్రకారం స్థాపింప బడిన సంస్థలపై జారీ చేయవచ్చును. ప్రయివేటుసంస్థపై యిటువంటి వుత్తరువు యిదివరకు జారీ చేయబడినట్లు సూచింప బడలేదు.

కాంగ్రెసు సంస్థ ఎంత బలవత్తరమైన దైనప్పటికి, రాష్ట్రప్రభుత్వ సభ్యులందలి సభ్యులే అయినప్పటికి, అంతకుమించిన బలవత్తర రాజకీయసంస్థ యింకొకటి లేనప్పటికి స్థాపింపబడిన ప్రజాసంస్థగా దానిని ఎంచుటకు వీలులేదు. ప్రజలహక్కులు బాధ్యతలను నిర్ణయించి కాపాడే ప్రజాసంస్థగా కాంగ్రెసు చట్టరీత్యా నమోదు చేయుటకు వీలులేదు. కనుక "రిటు ఆఫ్ ప్రొహిబిషను" ఉత్తరువు యీ కేసులో జారీచేయ వీలులేదు. ప్రయివేటు సంస్థల ఎన్నికలలో అక్రమతకలుంటే వాటిని సరిదిద్దుటకు వాటిసభ్యుల హక్కులు కాపాడుట గూడ రాజ్యాంగవిధానం 226 సెక్షనులో అధికారం యివ్వబడినదని చెప్పవీలులేదు. పైగా సాధారణ చట్టముల ప్రకారం రక్షణ పొందుటకు అవకాశము వున్నపుడు "రిటు ఆఫ్ మాండమసు" "రిటు ఆఫ్ ప్రొహిబిషను, యిత్యాది ఉత్తరువులు యివ్వరాదు.

"ఈ కేసులోపార్టీలు ప్రాంతీయాధికారగల కోర్టులో తమకు న్యాయం చేకూరుటకు అర్జీపెట్టుకోవచ్చును" అని జడ్జీలు తీర్పు చెప్పిరి.

సి. ఆర్. పట్టాభిరామను, ఆర్. రామసుబ్బయ్య, ఎన్. కోటీశ్వరరావుగార్లు వాదుల తరఫున వాదించిరి.

రాపూరు తాలూకాలో కాంగ్రెస్ పంచాయతీల ఎన్నికల నిలుపుదల

నెల్లూరు, జులై 11 : రాపూరు తాలూకా కాంగ్రెస్ పంచాయతుల ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుచేస్తూ స్థానికజిల్లామునసబు సుబ్రహ్మణ్యఅయ్యార్ ఉత్తర్వు చేశారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం నియమించిన ఎన్నికోద్యోగి నక్కా రంగనాయకమ్మగారూ, నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షు కార్యదర్శులూ కూడా ఎన్నికలు జరుపకుండా నిరోధింపబడినారు. (స్వ. వి.)

పోప్ ఉత్తర్వు

జులై 10 : కొరియాలో ఉన్న క్రైస్తవ మతప్రచారకులంతా, ఏమైనాసరే అక్కడే తమ స్థానాలకు అంటిపెట్టుకొని ఉండాలిఅని పోప్ ఉత్తర్వు జారీచేసినట్లు నేటిరాత్రి తెలియవచ్చింది.

దక్షిణ కొరియాలో కాథలిక్ మతప్రచార వ్యవహారమంతా ఒక అమెరికన్ అధ్యర్యాన సాగుతున్నది.

త్రైపక్ష సమావేశానికి కాశ్మీర్ మధ్యవర్తి ప్రయత్నం

ఒకటి రెండు రోజుల్లో ఢిల్లీకి డిక్సన్ ప్రయాణం

శ్రీనగర్, జులై 10: కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్‌డిక్సన్ ఒకటి రెండు రోజుల్లో ఢిల్లీకి వెడతారని తెలియవచ్చింది. ఈ యనతో పాటు రాజకీయ సైనిక సలహాదారులుగూడా వెడతారట. ఢిల్లీలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను కలుసుకొని, అట నుండి కరాచీనల్లి, పాకిస్థాన్ ప్రధాని లియాఖత్‌తో సంభాషిస్తాడట; పండిట్ నెహ్రూ, లియాఖతాలీఖాన్ గారలతో డిక్సన్ సంభాషణల ఉద్దేశ్యం, త్రైపక్ష సమావేశం యేర్పాటుచేయుటకు తొలిప్రయత్నం చేయడమే.

సంపాదకలేఖలు

యేలూరు కోచి

ఆర్యా, రోజూ ఉదయం 6-40 కి యేలూరు స్టేషనునుండి బయలుదేరుతోంది. బండికి ముందుగా "డిమ్మీ క్యారేజి" అమలు చేస్తున్నారు. బండి గూడెం వచ్చుసరికి పక్కన పెట్టాలైనూడ ప్రజలు ప్రయాణం గావించుచున్నారు. ఇయ్యది రైల్వే చట్టవిరుద్ధము. పట్టపగలు, యీకోచికి డిమ్మీ క్యారేజి పెట్టి, చాలా మంది ప్రయాణీకులను పక్కలపై ప్రయాణం జేయించుటలో మేమీలేదు.

గావున, ఇట్టి యనవసర త్వరలో విరమించి, ప్రయాణీకులకు సౌకర్యము గలిగించుటకు యిందుమూలముగ విన్నవించు.

దద్దనాల-లక్ష్మీ సత్యనారాయణ,
తాడేపల్లిగూడెం,

* * *

విశాఖపట్నంతాలూకా ఆహారసంఘం

ఆర్యా, విశాఖపట్నం తాలూకా ఆహార సంఘములో తాలూకా కాంగ్రెసు అధ్యక్షునకు స్థానమివ్వలేదు. సంఘము యేర్పాటు అయినది మొదలు నేటివరకు ఒక సమావేశము కూడ జరుగలేదు. ఎందుచేతనని భోగట్టా చేయగా ప్రతిసారి కోరములేకసమావేశములు జరుగలేదని తెలియుచున్నది.

ఈ తాలూకా జిల్లాఅంతటిలోను చాలా వెనుకబడియున్నది. యిచ్చట సరియగు నీటి వసతులు గాని యేటికాలువలుగాని లేవు. ఆహారధాన్యముల పంపకవిధానములోగాని సేకరణ విధానములోగాని, యెన్నియో లోపాలు ప్రజాప్రతినిధులనుండి పొందవలసియున్నది. అట్టితరి తాలూకా ప్రజాక్షేమమునకు, ప్రజల తాలూకు ప్రతినిధులనుండి భోగట్టా తెలుసుకొన యేర్పరిచిన సంఘము సభ్యులు హాజరుకాక సమావేశములు జరుగుటలేదన్న యెట్టి సభ్యుల నియమించియుండిరో సర్వవిదితమే. యిట్టి హాజరుకాని సభ్యులవలె ప్రజాసేవచేయ నుద్యుక్తులగు వ్యక్తులను నియమించి, సక్రమముగా సమావేశములు యేర్పాటు యొందులకు చేయకుండిరో తెలియకున్నది. ఇప్పుడయినా ప్రభుత్వోద్యోగులు ఈ విషయమును గమనించి సక్రమముగా సమావేశములకు హాజరగు సభ్యుల నియమించి ప్రజాక్షేమదృష్ట్యా ఆహారసంఘం పనిచేయునట్లు చేయించెదరని ఆశించుచున్నాను.

తాటికొండ శ్రీరసింగరావు,
తా. కాం. అధ్యక్షు.

నిర్బంధవేసూ

ఆర్యా, జులై 8 న మా గ్రామ దరు రాజకీయులువచ్చి యీ మద్రాసు గవర్నరుగారు హిందూపురం వచ్చే సందర్భములో డ్రామా వేస్తారనీ గ్రామస్థులంతా టికెట్లుతీసి కొని తీరవలెననీ అన్నారు. ఎక్కువరేటు టిక్కెట్లు తీసుకోలేని చేనేత పారిశ్రామికులు రేషనింగ్ కార్డులు లాగుకొని పోయినారు. ఇదేకాక వారిపైన తప్పుడు అక్రమకేసులుకూడా పెట్టెదమని బెదిరించినారు. పేదలకు జీవనము జరుగుటయే గుర్తుటమైన ఈ రోజులలో ఇట్లా అక్రమ వసూళ్లు చేయడము అన్యాయముగా నున్నది. ఈ విషయము పై అధికారులు గమనించి యిటువంటి నా యిటువంటి అన్యాయములు కలుగకుండా చేసి దీని ప్రజలను కాపాడుదురని కోరుచున్నాము.

ముద్దిరెడ్డిపల్లి, శీలారామయ్య

"దక్షిణకొరియాపై దాడిచేయడం సమితిపై దాడి చేయడంతో సమానమే

ఉత్తరకొరియా చర్యపై ఫిలిప్ జెస్సప్ విమర్శ

ఫార్మోస్ట్స్‌విల్, జూలై 10: దక్షిణ కొరియామీద దాడిచేయటం ఐక్యరాజ్య సమితిమీద దాడి చేయుటతో సమానమనీ, ఐక్యరాజ్యసమితి కార్యాలయంమీద నూటిగా దాడిచేసిఉంటే పరిస్థితి ఎట్లా ఉండేదో ఇప్పుడు సరిగ్గా అట్లాగే ఉందనీ అమెరికా సంచార రాయబారి డా॥ ఫిలిప్ జెస్సప్ ఈ వేళ ఇక్కడ వర్జినియా విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ అన్నాడు.

"కొరియాలో యుద్ధంముందు ఎవరు ప్రారంభించారు అన్నది విస్పష్టం. అకారణంగా హఠాత్తుగా ఉత్తర కొరియన్ సైన్యాలు దక్షిణ కొరియామీదికి దండయాత్ర ప్రారంభించినవి. దక్షిణ కొరియా సైన్యాలు ఆత్మరక్షణ సమాయత్తమై ఉన్న వనవచ్చును గాని, దండయాత్రకు సమర్థమైన స్థితిలో లేవనీ కాని అటు ఉత్తరకొరియన్ సైన్యాలు 38 వ అక్షాంశరేఖకు దిగువనఉన్న పర్వత ప్రదేశాలను ఆక్రమించుకొని దండయాత్రకు తయారవుతున్నట్టు కనిపించినవనీ, ఐక్యరాజ్య సమితి కొరియా కమిషన్ యుద్ధం ప్రారంభం అవటానికి ముందురోజుననే ఒక నివేదిక పంపింది; ఈ నివేదికనుబట్టి అపరాధం ఎవరిదో విస్పష్టంగా తేలిపోతోంది. ఉత్తర కొరియా సైన్యాలు పూర్వ నిర్ణీతపథకం ప్రకారం పెద్దఎత్తున దండయాత్ర సాగిస్తున్నవనీ; ఇది గట్టి ప్రయత్నం లేకుండా నిముషాల మీద ప్రారంభించిన దాడికాదనీ, కమిషన్ ఆతర్వాత తన నిష్పాక్షిప్రాయాన్ని ప్రకటించింది. భద్రతామండలిలో రష్యా పాల్గొనలేదు కాబట్టి మండలి తీర్మానం చెల్లనేరదనటం అసందర్భం. మండలి సమావేశంలో పాల్గొనకపోవటం రష్యాదే తప్పు. సమితి ప్రజాశీలక ప్రకారం, భద్రతామండలి నిరంతరం సమావేశమై యున్నట్టు పరిగణించబడుతుంది; అటువంటప్పుడు మండలికి ప్రతినిధులను పంపేబాధ్యత రష్యామీద ఉన్నది. ఈ బాధ్యతను తప్పి రష్యా ప్రవర్తించింది.

అమెరికాను "సామ్రాజ్యవాది" అని దూషించటం రష్యాకు మొదట్నుంచీ వస్తున్న ఆచారమే. తన తప్పును ఇతర్లమీద మోపటం రష్యా గుణం. మంచూరియా, మంగోలియా, సింకియాంగ్ మొదలైన ప్రాంతాలలో రష్యా సాగిస్తున్న దుస్తంత్రాలు, తూర్పు యూరప్‌లో రష్యా సాగించిన "విమోచన కార్యక్రమం" ఇవే అసలైన సామ్రాజ్యవాదం ఎవరిదో నిరూపిస్తున్నవి. కమ్యూనిస్టులు ఒకవంక తూర్పుయూరప్‌ను విమోచిస్తూ రెండోవంక ఇండోనీషియా పాకిస్తాన్ సింహళాల స్వాతంత్ర్యదినమును అమెరికా తోడ్పడింది. మండలి [illegible] నిష్క్రమించి కొరియా ఏకీకరణను అడ్డంకపరుస్తున్నది రష్యాయేగాని అమెరికా కాదు. కొరియాలో శాంతి భద్రతలను పునరుద్ధరించి న్యాయమైనవిధంగా సమస్యా పరిష్కారం చేయటానికి ప్రయత్నిస్తున్నది అమెరికాయేగాని రష్యాకాదు."

కొరియా యుద్ధసమాప్తి మార్గం

రష్యాకు బ్రిటిష్ సూచనపై వదంతి

లండన్, జూలై 10: కొరియాలో యీ యుద్ధాన్ని సమాప్తి చేయుటకు, మాస్కోకు తాను కొన్ని సూచనలు పంపదలచినట్లు, తెలియజేస్తూ బ్రిటిష్ ప్రభుత్వం, ఫ్రాన్సుకు ఒకలేఖ పంపిందని, వదంతి బయలు దేరింది. బ్రిటిష్ ప్రభుత్వం ఫ్రాన్సుకు యిలాంటిలేఖ పంపినట్లు వెలువడిన వార్తల కేమీ ఆధారం లేదని, బ్రిటిష్ విదేశాంగ కార్యాలయోద్యోగి ఒక రన్నారు.

"బ్రిటన్ ఐక్యరాజ్యసమితి సభ్యత్వ రాజ్యం; కనుక, కొరియాయుద్ధాన్ని తుదముట్టించే మార్గం గురించి, మిగతా రాజ్యాలతో మామూలుగా సమాలోచన జరుపుతున్నది. అయితే, కొరియా యుద్ధమాపక్తికి, బ్రిటిష్‌ప్రభుత్వం యితమిద్ధంగా కొన్ని సూచనలను తయారుచేసి, వాటిని మిగతా రాజ్యాలకు పంపేతరుణం యింకా ఆసన్నం కాలేదు" అని యీ ఉద్యోగి చెప్పారు.

ప్రభుత్వోద్యోగులకు హెచ్చు అలవెన్సు

మంత్రులవద్దకు రాయబారం

చెన్నపట్నం, జూలై 11: సెక్రటేరియట్ సంఘ ప్రతినిధులు కొందరు సంఘం తరఫున ముఖ్యమంత్రి కుమారస్వామిరాజా గారినీ, ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డి గారిని జూచి, దేశంలో ధరలు హెచ్చిన సంగతినీ, అందువల్ల తమకు ఇచ్చే అధికరణ అలవెన్సును హెచ్చింపవలెననీ తెలుపుకొనిరి. కేంద్రప్రభుత్వ అలవెన్సు స్కేలును వీరైనంతవరకు అమలుజరుపవేడిరి. మంత్రులు సానుభూతితో విచారించెదమని తెలిపిరి.

ప్రమోషనులలో సాధారణ పరిస్థితులలో హెచ్చుసర్వీసు ఉన్నవారిని నిర్లక్ష్యము చేయరాదనీ, చేసిన సంవత్సరమున ఏనికు ప్రమోషను ఎందుకు [illegible] తెలుపవలెనని కోరేటు ఇవ్వవలెనని కూడా రాయబార వర్గమువారు కోరిరి.

శృంగాల స్వామికి స్వాగత సన్నాహం

[స్వకీయ విలేఖరి]

తిరుపతి, జూలై 10: నిన్న సాయంత్రం ఈ వూళ్ళో దాదాపు అన్ని ఇళ్ళకూ వేపాకు తోరణాలు కట్టారు. కారణం ఏమిటా అని విచారించగా, రాత్రి రెండు మఖాలూ, తలకు కొమ్ములూ వుండే స్వామి వస్తాడనీ, వేపాకు తోరణంలేని ఇళ్ళనూ, ఇళ్ళల్లోని వాళ్ళనూ భస్మం చేస్తాడనీ వదంతి పుట్టినట్లు తెలిసింది.

తెల్లవారేసరికి వేపాకు తోరణం కట్టని ఇళ్లుకూడా ఏమీ ప్రమాదం లేకుండా మామూలుగానే వున్నాయి.

పర్వదినాలు ఏమిటంటే, వనమహోత్సవాల రోజుల లోనే, ఊళ్ళోని వేపచెట్లన్నీ బోడితలలు వేశాయి!

కొరియాలో మెక్ ఆర్థర్‌ను సమితి సేనానిగా నియమించడం అక్రమమనికార్యదర్శికిరష్యాఅధిక్షేపణ

మాస్కో, జూలై 11: జనరల్ డౌగ్లాస్ మెకార్థర్‌ను కొరియాలో ఐక్యరాజ్యసమితి తరఫున సేనానాయకుడుగా నియమించటం అక్రమమని ఖండిస్తూ రష్యను ప్రభుత్వం సమితికి ఈవేళ కేబుల్‌ద్వారా సందేశం పంపింది. దక్షిణ కొరియా ప్రభుత్వాన్ని బలపరుస్తున్నందుకు సమితిని అమెరికాను కలిపి మళ్లీ ఒకసారి రష్యన్ ప్రభుత్వం దుయ్యబట్టింది.

సమితితరఫున కొరియాలో సర్వసేనానిని నియమించడానికిఅమెరికాకు అధికారంఇస్తూ మండలి చేసిన తీర్మానాన్ని సమితి కార్యదర్శి ట్రిగ్వేలీ రష్యా ప్రభుత్వానికి అందజేశాడు. దానికి ప్రత్యుత్తరం పంపుతూ ఈవిధంగా తెలియజేసింది:

జూన్ 27 న చేసిన తీర్మానాన్ని ఏయే కారణాలవల్ల అక్రమమని ఖండిస్తుటం అయిందో ఈ తీర్మానాన్నికూడా ఆ కారణాలచేతనే అక్రమమని ఖండిస్తున్నాము.

శాశ్వత సభ్యులలో ఇద్దరు హాజరులోలేని సమయంలో ఈ తీర్మానాలు చేయబడినవి. అంతేగాక తీర్మానానికి అనుకూలంగా 6 వోట్లు మాత్రమే వచ్చినవి. 7 వ సభ్యుడైన కూమింటాంగ్ ప్రతినిధికి న్యాయతః సమావేశంలో పాల్గొనే అధికారం లేదు. ఈ పరిస్థితిలో ఈ తీర్మానం అక్రమమని చెప్పనవసరం లేదు. కొరియా ప్రజలమీద అమెరికా సాగిస్తున్న దురాక్రమణను సమితి పేరుతోను సమితి పతాకతో పులిమి పుచ్చడానికి చేస్తున్న ప్రయత్నం ఇది ఈ తీర్మానం ప్రకారం కొరియాలో ఐక్యరాజ్యసమితి పతాకము కనక వాడితే, ఆపతాకను అక్రమంగా వినియోగించినట్టే అవుతుంది. ఏతానతా, రష్యన్ ప్రభుత్వం రెండు విషయాలు విస్పష్టపరచ గోరుతున్నది.

జులై 7వ భద్రతామండలి చేసిన తీర్మానం అక్రమం; కొరియా జాతిమీద అమెరికా చేస్తున్నదురాక్రమణకు సమితి దీనిమూలకంగా పత్తాను ఇచ్చినట్లు అవుతోంది.

భద్రతామండలిపై ప్రవదా విమర్శ

మాస్కో, జూలై 10: భద్రతామండలి పక్షపాతంవచ్చి నిర్వీర్యం అయిపోయిందనీ ఈ అదను చూసుకొని కొరియాలోను ఆసియాలోను తాము సాగిస్తున్న దౌర్జన్యాన్ని సమర్థించడానికి దీన్నో సాధనోపాయంగా కొందరు వినియోగ పరుచుకుంటున్నారనీ, "ప్రవదా" సోమవారంనాడు వ్యాఖ్యానించింది. "బ్లడీ ఫూల్స్" (వెర్రివెధవలు) అనే శీర్షికతో భద్రతామండలి సభ్యుల్ని తిడుతూ లిట్ రరీ గెజెట్ సంపాదకుడు శనివారంనాడు వ్రాసిన వ్యాసాన్ని ప్రవదా పునర్ముద్రించింది.

రష్యాపై ఆక్షేపణ విచారించాలి

ఐక్యరాజ్య ఉపసమితికి జాతీయ చైనా అభ్యర్థన

లేక్‌సక్సెస్, జూలై 10: జాతీయచైనా ప్రతినిధి ఈ వేళ ఐక్యరాజ్య ఉపసమితిలో ప్రసంగిస్తూ రష్యా చైనాపై దురాక్రమణ జరిపినదన్న తమ అధిక్షేపణను ఐక్యరాజ్య సమితి విచారిందగలదని ఆశిస్తున్నామనీ, రెండు మూడు వారాలలో ఈ ఉపసమితి ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలనీ అన్నాడు.

ఐక్యరాజ్యసమితి డిసెంబరు 8 వ తేదీని జరిగిన సమావేశంలో ఏ దేశము చైనా విషయంలో కలగ జేసుకోకూడదని హెచ్చరిక చేసింది.

జాతీయచైనా ప్రతినిధి డాక్టర్ ట్సింగ్ ఈ విషయంలో ప్రసంగిస్తూ కొరియా సమస్య ఎలాంటిదో చైనా సమస్యకూడా సరిగా అలాంటిదేననీ చైనాలోకూడా కొరియాలో జరిగిన దురాక్రమణవంటిదే జరిగిందనీ చైనాలో రష్యా దురాక్రమణ చేసినదనీ చెప్పారు.

ఐక్యరాజ్య ఉపసమితి అధ్యక్షుడు ఈ విషయంలో ప్రసంగిస్తూ కొరియా విషయంలో దేశాలన్నీ కలిసి బాహాళ్యం మత రక్షణ ఏర్పాటు చేశాయనీ ఇది చాలా గొప్ప విషయమనీ అన్నారు.

ఈ ఉపసమితికి దక్షిణాఫ్రికా ప్రతినిధి జె. ఆర్. జోర్డాన్‌ను ఉపాధ్యక్షుడుగా ఎన్నుకొన్నారు.

యుద్ధం ఫార్మోజాకు వ్యాపించరాదు

కామన్సుసభలోకార్మిక పక్షసభ్యుని హెచ్చరిక

లండను, జులై 10: బ్రిటిషు కామన్సుసభలో కార్మిక పక్షసభ్యుడు వుడ్రోవ్యాట్, ఫార్మోజా రక్షణార్థమై అమెరికాకు ఎట్టిసహాయం వాగ్దానంచేసి ఉన్నదని అడగగా, విదేశాంగశాఖఉపకార్యదర్శి ఎర్నెస్ట్ జేమ్స్ ఏమీలేదన్నాడు.

ఫార్మోజా రక్షణకు తోడ్పడి యుద్ధాన్ని కొరియాదాటి పోనివ్వమని బ్రిటిషుమంత్రి విస్పష్టప్రకటన చేయాలనీ, ఆరంగం కొరియాకు సంబంధించినది కాకపోవడమేగాక, చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంకింద ఉన్నట్టు బ్రిటను గుర్తించి ఉన్నదనీ వుడ్రోవ్యాట్ హెచ్చరించాడు.

జేమ్స్ సమాధానం చెబుతూ, జూను 28 న ప్రధాని చేసిన ప్రకటన బ్రిటను విధానాన్ని స్పష్టం చేస్తున్నదనీ, కొరియాలో అమెరికా సాగించిన చర్యను బలపరుస్తూ బ్రిటను, జపాను సముద్రంలో ఉన్న బ్రిటిషు బలాలను అమెరికా అధికారులకు వప్పజెప్పిందనీ అన్నాడు.

కొరియా గురించి రష్యాప్రచారం

లండనులోని సోవియటు రాయబార కేంద్రంయొక్క వార్తాశాఖ ప్రచురణ సోవియట్ న్యూస్' కొరియాపరిస్థితి గురించి చేస్తున్నప్రచారం పట్ల ఆక్షేపణ తెలుపాలని కన్సర్వేటివు సభ్యుడు జాన్ బోజెర్స్ నేడు పార్లమెంటులో చేసినసూచన తోసివేయబడింది.

అమెరికా బ్రిటనులు అకారణంగా, బుద్ధిపూర్వకంగా ఉత్తరకొరియాపై దురాక్రమణ చేసినవనీ, జాన్‌పోస్టర్ డలస్ వంటి వ్యక్తులు యుద్ధోన్మాదులనీ ఈఅధికారపత్రికప్రచారం చెయ్యడం సహించదగినదేనా అని బోజెర్స్ అడుగగా ఎర్నెస్ట్ జేమ్స్, ఆట్టిప్రచారాన్ని స్వాస్థ్యయుతులైన ప్రజలు అర్థంచేసుకొగలరన్నాడు.

అధిక ఆహారోత్పత్తికి తీవ్రకృషి చేయవలసిన ఆవశ్యకత

ఆహార మంత్రి శ్రీ మున్షీ ఉద్బోధ

నాగపూరు, జులై 10: "1951 సం॥ము లోపుగా ఆహారకొరతను తొలగించుటకు అధిక ఆహారోత్పత్తి కార్యక్రమమును తీవ్రతరముగా సాగించు టవసరము. ఈ అధిక ఆహారోత్పత్తి కృషి యెట్లు సాగుచున్నదో సింహావలోకనము గావింపవలసిన సమయము వచ్చినది. నాకు తెలిసిన సమాచారమును బట్టి ఈ విషయము నిత్యస్వీకారయోగ్యమైనదని, నిత్యవ్యవహారములకు యెంత శ్రద్ధచూపుచున్నారో అంతశ్రద్ధయే దీనికి చూపుచున్నారుగాని విశేషశ్రద్ధచూపుట లేదని తెలిసినదే' అని భారత ఆహారశాఖమంత్రి శ్రీ కె. ఎమ్. మున్షీ గారు మదరాసు నుండి ఈ మీదుగా ఢిల్లీ వెళ్లినవారు భారతి యునైటెడ్ ప్రెస్ వారితో ముచ్చటించుచు చెప్పిరి.

అధిక ఆహారోత్పత్తి విషయమై విశేష శ్రద్ధ చూపవలసిన ఆవశ్యకతను స్పష్టము చేయుచు కేంద్ర ప్రభుత్వమువారు రాష్ట్రీయ ప్రభుత్వములకు ఒకలేఖ నంపిరని తెలియుచున్నది. ఆహారకొరతను తొలగించుటకు గాను పొలములలో ఎక్కువగా పండించుటకు చర్యలు గైకొనవలెనని ఈ లేఖ సూచించుచున్నది.

గుత్తసేకరణము, గుత్తపంపకము విషయమై దేశమంతట ఒకేవిధమైన పద్ధతి నవలంబించు విషయమై వేసిన ప్రశ్నకు సమాధానమొసంగుచు ఆహారసేకరణ సంఘమువారు భారత ప్రభుత్వమువారికి అందజేసిన నివేదికను భారత మంత్రివర్గమువారు చర్చింతురని, సంఘ సలహాలను అమలుచేయు విషయమై అంత్యనిర్ణయము గావింపబడునని శ్రీ మున్షీ గారనిరి.

వృక్షోత్పత్తి కృషి విషయమై శ్రీ మున్షీ గారు ప్రస్తావించుచు, ఈ కృషిలో ప్రభుత్వమువారికి తోడ్పడవలసినదిగా తాను కాంగ్రెస్ మహాసభాధ్యక్షులగు డా॥ పట్టాభి సీతారామయ్యగారిని కోరెనని వెల్లడించిరి.

చెట్లపై పన్ను విధించు సూచన విషయమై ప్రశ్నింపగా వనమహోత్సవములో నాటిన చెట్లను రక్షించిపోషించుటకు గాను స్థానిక స్వపరిపాలనా సంస్థలు తమ ఆదాయములో కొంతభాగమును ప్రత్యేకించవలెనను అభిప్రాయము వెల్లడించిరి.

ఫిల్మీలో అత్యవసరమైన పనులు వుండుట వల్ల తాను హైద్రాబాదు వెళ్లజాలకపోయెనని తన ప్రస్తుతకార్యక్రమము ననుసరించి తాను జులై 23 న బొంబాయి, జులై 25 న నాగపూరు వెళ్లునని మున్షీ గారు. చెప్పిరి నాగపూరులో అధిక ఆహారోత్పత్తికి యింతవరకు జరిగిన కృషిని ఆయన తెలిసికొని, ఇంకను ఎక్కువ ఆహారము పండించు చర్యలవిషయమై అధికారులతో చర్చలు గావించునని తెలియుచున్నది.

యుగాండా భూములు యూరోపియనుల కివ్వబడవు

ఆఫ్రికనులకు బ్రిటను అభయం

లండను, జూలై 10: యుగాండా ప్రొటెక్టరేటు అభివృద్ధి ఆఫ్రికను ప్రజలకే లాభదాయకంగా ఉండగలదని అభయమిస్తూ బ్రిటిషు, యుగాండా ప్రభుత్వాలు నేడు సంయుక్త ప్రకటన చేసినవి.

అక్కడి భూమిని పెద్ద మొత్తాలలో యూరోపియను రైతుల కివ్వడానికి బ్రిటను యత్నిస్తున్నదన్న వార్తలు ప్రబలంగా ఉన్నందున ఈ ప్రకటన జరిగింది.

యూరోపియను వలస దార్లను యుగాండాలోకి రానివ్వరాదనే ఆచారానికి తిలాపతు ఉండదని ఉద్ఘాటింప బడింది.

యుగాండా గవర్నరు అరణ్యాలకూ, రోడ్లకూ, నగర నిర్మాణానికీ, ఇతర ప్రజా సౌకర్యాలకూ అవసరమైన భూమిని స్వాధీనపరచు కొనడానికి చట్టం సమ్మతిస్తుంది. కాని స్థానిక ప్రభుత్వాల ఒప్పందల లేకుండా గవర్నరీసను చెయ్యడమని మాట ఇవ్వబడింది.

స్థానిక ప్రజలకు లాభిస్తుందని తోచినప్పుడు గవర్నరు యూరోపియనులకు వ్యవసాయానికి గానున్నూ, పరిశ్రమలకు గానున్నూ, తదితర ఉపయోగాలకు గానున్నూ భూమి ఇవ్వవచ్చును. కొద్ది మొత్తమే అయితే భూములను యూరోపియను వలస దార్లకు కూడా ఇవ్వ వచ్చును.

రాజాజీ ఢిల్లీ ప్రయాణం

ఈవారంలో కేంద్రమంత్రి పదవీ స్వీకారం

మద్రాసు, జూలై 11: కేంద్రంలో మంత్రిగా నియమింపబడిన సి. రాజాగోపాలాచారిగారు జులై 13 న విమానంద్వారా ఢిల్లీకి చేరుకోగలరనీ, ఈవారంలో మంత్రి పదవి స్వీకరించగలరనీ తెలుస్తున్నది.

వీరి కుమార్తె శ్రీమతి నామగిరి కూడా వీరితోకలిసి ఢిల్లీకి వెడతారు.

పెద్ద యుద్ధానికి కమ్యూనిస్టుల సన్నాహాలు

(1-వ పేజీ తరువాయి)

చుపుని బయటపడగలిగింది.

యుద్ధరంగం

జనరల్ మెకార్థర్ కార్యాలయం నేటి రాత్రి చేసిన ప్రకటనను పట్టి యుద్ధరంగం ఈ కింది విధంగా ఉన్నది:

చోనాన్-చోచివాన్ రంగంలో కమ్యూనిస్టుసేనలు మరొక పెద్దదాడికి సన్నాహపడుతున్నవి. టేజాన్‌కు పశ్చిమ దిక్కుమీద, చోచివాన్ సమీపంలో, కొరియన్ మూడుపటాలం అమెరికన్లమీద దెబ్బతీస్తున్నది.

చోనాన్‌కి తూర్పుగా 15 మైళ్ళ దూరములో ఉన్న చించాన్ దగ్గర కొరియన్ రెండవ పటాలం పోరాడుతున్నది. చోనాన్-చోచివాన్ రంగంలో ఒక పెద్ద ఎత్తున చక్రవ్యూహాన్ని కొరియన్లు పన్నుతున్నట్లు కనిపిస్తున్నది.

పోయంగ్టీన్‌కి 70 మైళ్లు తూర్పుగా ఉన్న టాన్యాంగ్ ప్రాంతంలో కొరియన్లు జరుపుతున్న చర్యలు, తూర్పుతీరాన జరుపుతున్న చర్యలు కీలక రహదార్ల కేంద్రమైన టేగూకి ప్రమాదం ఏర్పడుతున్నది. టేగూకి ప్రమాదం ఏర్పడితే అమెరికన్ల చెతిలో ఉన్న ఏకైక రేవు పట్టణం పూసాన్‌కి ప్రాణాంతకంగా పరిణమించగలదు.

తూర్పుతీరాన ఉన్న శత్రుసేనలు దేశంలో పలికి చొచ్చుకుని వచ్చి టాంన్యాంగ్ నుంచి సరాసరి దక్షిణానికి వస్తున్న సేనలతో కలుసుకుంటే ఈ ప్రమాదం స్థిరపడుతుంది.

ఉంసాంగ్ - చెంగ్జూరంగంలో దక్షిణ కొరియా సేనలమీద కమ్యూనిస్టుల ఒత్తిడి మరింత ఉధృతమైనది. కమ్యూనిస్టుల 15 వ పటాలపు సైనికులు ఉంసాంగ్‌కు వాయవ్యంగాఉన్న మిట్టభూములమీదికి పెట్టివేశారు. చుంజూకి దక్షిణంగా ఉత్తరకొరియన్ పటాలాలు దక్షిణకొరియన్ సైనికులతో పోరాడుతున్నవి.

టాన్యాంగ్‌కి వాయవ్యంగా ఉన్న నిన్నీదగ్గర పోరాటం జరుగుతున్నది. టాన్యాంగ్‌కి ఈశాన్యంగా ఉన్న కౌలేరీ దగ్గర సంఘర్షణలుచూస్తే దక్షిణానికి తోసుకునిరావాలని ప్రయత్నించే శత్రువులను అమెరికామిత్రులబలాలు ప్రతిఘటిస్తున్నట్లు కనిపిస్తున్నది.

టేజాన్‌పై ద్విముఖదాడి

టేజాన్‌పైకి చోచివాన్‌మీదుగా జరుగుతున్న ప్రధానదాడేకాక, దానికి తూర్పుగా ఉన్న దొడ్డిదారిమీదుగా రెండు కమ్యూనిస్టు పటాలాలు మరొకదాడినికూడా చేస్తున్నవని వార్తలు వచ్చినవి. ఈ రంగంలోనే నిన్న రెండు కమ్యూనిస్టు పటాలాలను దక్షిణ కొరియన్లు తుడిచిపెట్టినట్లు వార్త వచ్చినది.

చోచివాన్ నుంచిసస్తున్న కమ్యూనిస్టు సేనల అగ్రదళాలు టేజాన్‌కు పదిహేను, ఇరవై మైళ్లలోకి వచ్చినవని మెకార్థర్ కార్యాలయోద్యోగి నేడు వెల్లడించాడు. కాని అన్నిటికన్నా ముందుకుతోసుకుని వచ్చిన దళం నగరానికి ఎంతదగ్గరికి వచ్చిందోమాత్రం వెల్లడించలేదు.

కాని కమ్యూనిస్టులు 15, 20 మైళ్ళలోకి వచ్చారంటే బహుశా వారు కుంనదిని సమీపించే ఉంటారని చెప్పవలసి ఉంటుంది. ఈ నది టేజాన్‌కి ఉత్తరం పది, పదిహేనుమైళ్ళ దూరంలో మలుపు తిరుగుతున్నది. టేజాన్‌కి ఉన్న ప్రకృతి సిద్ధమైన రక్షణ ఇదిఒక్కటే.

కాలయాపనమే మెకార్థర్ లక్ష్యం

ఏవిధంగానైనా కాలాన్ని నెట్టి సపయిలు వచ్చేవ్యవధిని సంపాదించటమే మెకార్థర్ ముఖ్యోద్దేశమనీ, ఈ కాలాన్ని సంపాదించటానికి అతడు భూభాగంలో వచ్చేవస్థానాన్ని లెక్కచేయటం లేదనీ మెకార్థర్ కార్యాలయానికి చెందిన ఒక ఉన్నతి సైనికోద్యోగి నేడు వెల్లడించాడు. సమగ్రయుద్ధవ్యూహాలను నిర్మించటానికి ఎంతకాలం పడుతుందో ప్రజలుగ్రహించలేకుండా ఉన్నారనీ దానికి వెనకాల ఎన్నో సప్లయి వర్గాలను నిర్మించుకోవలసి ఉన్నదనీ అతడు అన్నాడు.

గట్టిగా నిలవటానికి సన్నాహాలు

కొరియాలో అమెరికన్ సేనలు గట్టిగా నిలవటానికి ఒక రక్షణశ్రేణిని నిర్మిస్తున్నారనీ, అక్కడినుంచి ఉపసంహరణ అనేది జరగదనీ, కమ్యూనిస్టులు దానిని ఛేదించటం సాధ్యపడదనీ నేడు వాషింగ్టన్‌లో ఒక సైన్యశాఖోద్యోగి వెల్లడించాడు. ఆశ్రేణి యెక్కడవుండేదీ తనకు తెలియదని, అక్కడ అమెరికన్లు తప్పకుండా శత్రువులను నిలవరించటమేకాక, వెంటపడి తరుమ గలరని కూడా అతడన్నాడు.

దక్షిణ కొరియన్లు ఇప్పుడుగట్టిగా నిలబడిపోరాడే లక్షణాలను యెక్కువగా చూపిస్తున్నారని మెకార్థర్ అమెరికా రక్షణ శాఖకు తెలియజేసినట్లు కూడా ఇతడు వెల్లడించాడు.

అమెరికన్ల కొత్తబాంబు

అమెరికన్లు నపాం అనే కొత్తరకం అగ్నిబాంబులను శత్రువులమీద వాడుతున్నారు. ఈబాంబు పేలినప్పుడు అందులో జిన్ను గడ్డల మోస్తరుగా వుండే పెట్రోలు ముక్కలుగా పగిలి మండుతూ పక్కలవున్న అన్ని వస్తువులకూ గట్టిగా అంటుకుంటుంది. దాంతో ఆవస్తువులు కూడా మండిపోగలవు.

అమెరికన్ బాంబర్లు, ఫైటర్లు నేడుశత్రువులపై పెద్దదెబ్బలు తీసినవనీ, టాంకులూ, ఫిరంగులూ కలిపి శత్రువుల ఉధృతాన్ని తాత్కాలికంగా నిలవరించకలిగినవనీ అమెరికన్ అధికార ప్రకటన తెలియజేస్తున్నది.

కొరియాలో తాత్కాలిక విమానాశ్రయాలను తమఉద్యోగులు నిర్మిస్తున్నారనీ, సాధ్యమైనంతవరకూ దక్షిణ కొరియా విమానదళానికికూడా సహాయంచేస్తామనీ అమెరికన్ విమాన దళాధిపతి స్ట్రాట్ మెయిర్ తెలియజేశాడు. కొద్దిరోజులనుంచీ ఉత్తర కొరియన్ విమానాలు ఎక్కడా కనిపించకపోవటం ఆశ్చర్యంగా ఉన్నదనీ, అవి ఎక్కడికి పోయినవో తెలియటం లేదనీ అంటూ "బహుశా మాదెబ్బకునిలవలేకపోయిన వేమో" అని అన్నాడు.

సముద్ర విమానాలుకూడా అమెరికానుంచి వస్తున్నవని అతడు తెలియజేశాడు.

స్వబలాలమీదనే మళ్లీ అమెరికన్ విమానాల దాడి

మళ్లీ మస్టాంగ్ విమానాలు అమెరికన్ సేనలమీద దాడిచేయగా ఇద్దరు సైనికులు మరణించినట్లు తెలియవచ్చినది. ఇదివరకు కూడా ఆస్ట్రేలియన్ మస్టాంగ్ విమానాలు ఒకసారి అమెరికన్ స్థావరాలమీద దాడి చేసినవి. రెండోసారి దాడిజరగటానికి కారణం అగ్రదళ సంచాలకులు అప్పటికి పనిని మొదలు పెట్టకపోవటమేనని తెలుస్తున్నది.

ఈ వేళ (10 వ తేదీ) కొరియన్లు 7 గురు అమెరికన్ యుద్ధఖైదీలను కాల్చివేసినట్లూ, వారు చేతులు వెనక్కి కట్టబడి తుపాకిదెబ్బలతో కనిపించినట్లూ అమెరికన్ సైనిక కార్యాలయం ప్రకటించింది. పి. టి. ఐ—రాయిటర్ విలేఖరి మెకార్థర్‌ని ఆరుగురి శవాలే కనిపించినట్లు తెలియజేశాడు.

టోక్యోలో అమెరికన్ కార్యాలయ అధికారి 11 వ తేదీ ఉదయం ఒక ప్రకటన చేస్తూ పలుగురు అమెరికన్లనే కాల్చివేసినట్లు ధృవపరిచాడు.

ఉత్తర కొరియన్ ప్రకటన

లండన్, జులై 10: నిన్న కొరియాతూర్పు తీరంలో కొరియన్ ప్రజాసైన్యం ఒక అమెరికన్ యుద్ధనౌకను ముంచివేసినదనీ, ప్రజాసైన్యాలు అన్ని రంగాల్లోనూ పురోగమిస్తున్నవని ప్యోంగ్యాంగ్‌నుంచి వచ్చిన వార్తలను టాస్ వార్తాసంస్థ వెల్లడించినది.

జూన్ 25 తేదీన దక్షిణ చ్యుంగ్‌యంగ్ రాష్ట్రములో ప్రజాసైన్యాలు అమెరికన్ రక్షణ స్థావరాలను ఛేదించినప్పుడు 800 మంది అమెరికన్ సైనికులు గాయపడటం, చావటం జరిగినదనీ, 60 మంది బందీలుగా పట్టుబడ్డారనీ ఉత్తరకొరియా సైన్యకార్యాలయం నిన్న ప్రకటించింది. పారిపోయే అమెరికన్ సైన్యాలు ఎంతో యుద్ధసామగ్రిని వదిలిపెట్టిపోయినవనీ, అయుద్ధ ఫలితంగా ప్రజాసేనలు టాయ్‌చూకి 31 మైళ్లు పడమరగా ఉన్న చంగానుని ఆక్రమించుకున్నవనీ ఆ ప్రకటన తెలుపుతున్నది.

ఇద్దరు అమెరికన్ వైమానికులను సజీవంగా పట్టుకున్నామనీ 12 అమెరికన్ విమానాలను కూల్చివేశామనీగూడా ఆ ప్రకటన తెలుపుతున్నది.

ఉత్తరకొరియా ప్రధాని కిం ఇల్ సెన్ నేడు ప్యోంగ్యాంగ్ రేడియోలో ప్రసంగిస్తూ కొరియన్ ప్రజలంతా కొరియా ప్రజాప్రభుత్వాన్ని బలపరుస్తున్నారనీ, యుద్ధం మొదలైన తర్వాత రక్షణలక్షమంది కొరియన్ యువకులు ప్రజాసైన్యంలో చేరారనీ ప్రకటించాడు.

"కొరియన్ ప్రజలంతా కలిసి అమెరికన్ సేనలను పూర్తిగా చావగొట్టండి. ఆ బందిపోటు కొరియన్ ప్రజలను మనుషులుగా భావించటంలేదు. ప్రకలనెత్తురును పిండి పీల్చిన అమెరికన్ పెట్టుకార్ల ఖజానాలను ఇంకా నింపటానికి పనికివచ్చే వలస ప్రజలుగా మాత్రమే అమెరికన్లు మనలను చూస్తున్నారు" అని కిం ఇల్ సెన్ ఆ విజ్ఞప్తిలో హెచ్చరించాడు.

అమెరికన్ సేనల్లో జపాన్ వారు

అమెరికన్లు కొరియా యుద్ధంలో జపాన్ వాళ్ళను ఉపయోగిస్తున్నారని ఉత్తర కొరియా రాజధాని ప్యోంగాంగ్ నుంచి వచ్చినవార్తలవల్ల స్పష్టపడుతున్నట్లు టాస్ వార్తాసంస్థ తెలియజేసింది. సువాన్ రంగంలో జరిగిన పోరాటంలో 80 మంది జపాన్ సైనికోద్యోగుల శవాలు కనిపించినట్లు ఆ వార్త వెల్లడించింది.

అంతేకాక, ఇంచాన్ అక్రమణకుముందు మూడురోజుల్లో అక్కడ వెయ్యిమంది నిరపరాధప్రజలు ఘోరంగా చంపబడ్డారనికూడా టాస్ వార్త తెలియజేస్తున్నది.

ఉత్తరకొరియా నష్టాలు

టోక్యో, జులై 10: టోక్యోలో అమెరికన్ సైనిక కార్యాలయం నేడు ప్రకటించిన అంచనాలనుపట్టి జూన్ 25 తేదీ మొదలుకుని 71 కొరియన్ టాంకులు ధ్వంసమైనట్లూ, మరి 49 దెబ్బతిన్నట్లూ తెలుస్తున్నది. 41 విమానాలనూ, 272 ట్రక్కులనూ, 14 కైలింజన్లనూ నాశనంచేసినట్లుకూడా ఆ అంచనా చెప్పుకుంటున్నది.

నేటివరకూ మొత్తం 256 అమెరికన్ విమానాలు నష్టమయినవనీ, ఆరు విమానాల ఆచూకీ చిక్కటంలేదనీ, 29 గురు వైమానికులు కనిపించటంలేదనీ ఆ ప్రకటన తెలియజేస్తున్నది.

సెవూల్‌లో బ్రిటిష్ రాయబారి గతి ఏమైనట్లు?

రష్యాకు బ్రిటిష్ అభ్యర్థన

లండన్, జూలై 10: "దక్షిణ కొరియా రిపబ్లిక్ మాజీ రాజధాని సెవూల్‌లో బ్రిటిష్ రాయబారి, కొరియా విప్లవ, యుద్ధం ప్రారంభమైనది లగాయతూ కన్పించడం లేదు. వీరి ఆచూకీ యేమైనా తెలిస్తే చెప్పవలసిందిగా బ్రిటిష్‌ప్రభుత్వం, సోవియట్ ప్రభుత్వాన్ని అర్థ

ఇప్పుడు! ఉత్తమైనది. రోజుకు తయారైన వెంటనే దంతములను శుభ్రము చేయుటకు

కాల్గేట్ డెంటల్ క్రీమును వాడినచో అది దంతక్షయమును ఆపుటకు సహాయపడును!

కాల్గేట్‌ను పరియగువిధముగా ఉపయోగించినచో దంతక్షయమును అపుటకు ఎల్లు సహాయపడునో ఎక్స్‌రేపటము సూచించుచున్నది.
భోజనమయిన వెంటనే కాల్గేట్‌తో దంతములను శుభ్రము చేయుచున్నయెడల దంతక్షయము ప్రారంభించకపూర్వమే దానిని అపుటకు సహాయపడగలదని దంతశాస్త్రము రుజువు చేయుచున్నది.
ప్రఖ్యాతి వహించిన దంతవైద్యుల సలహానుసరించి ఒకటబ్బ కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు భోజనయినవెంటనే కాల్గేట్ డెంటల్‌క్రీమతో శుభ్రము చేసిరి. రెండవజట్టువారు మామూలువద్ధతిగానే దంతధావనచేసిరి. సలహానుసరించి కాల్గేట్‌ను వాడిన వారిలో చాలామందికి దంతములలోని శిథిలము ఆళ్ళర్యకరముగా తగ్గినవి. దంతక్షయముగూడా బాగుకగ్గినదిని రెండవ జట్టువారిలో మిక్కిలి త్వరితముగా దంతక్షయము వృద్ధిచెందినవి. కాల్గేట్‌ను వాడుటవల్ల దంతక్షయము ఆగిపోవునని గాని లేక అంతకు పూర్వమున్న స్థితిని పోగొట్టుటకు సహాయపడునని గ్యారంటీ ఇచ్చుటలేదు. కాని భోజనమయిన వెంటనే కాల్గేట్‌ను వాడుటయే దంతక్షయమును తగ్గించుటకు సహాయపడు రుజువైన మార్గము.

COLGATE RIBBON DENTAL CREAM

కాల్గేట్ వారి ప్రసిద్ధమైన క్రీము

దంతరోగ చేయు నప్పుడు దుర్గంధమవుగూడా పోగొట్టుటకు ఎల్లప్పుడు కాల్గేట్‌ను వాడినచో దంతక్షయమును ఆపుటకు సహాయపడును। కాల్గేట్ నైలన్ టూత్‌బ్రష్‌ను కొనుడు.

నైలన్ బ్రష్ చిగుళ్ళ రక్షణకు వీలగు ఆకారములో నున్నది.

10 సం॥ గ్యారంటి

అమూల్య లోహముమీద అసలు బంగారు రేకును వేడివల్ల అంటించి తయారు చేయబడినవి. అట్లు కాదని నిరూపించువారికి రు. 500 బహుమానం యివ్వబడును.

పగడాలు, నల్లపూసలు, ముత్యాలు చుట్టుకొను బంగారు కట్టుతీగలు తులం 15 రూ. 5-0-0 రొండు,దాదం, షేపు చంద్రహారం 24 యించిలుది 15 రు 11-0-0, 13" రు 0-8-0 ఆర్డరు యిచ్చిన వెంటనే పంపబడును. పోస్టు ఖర్చులు రు 0-14-0 అదనము. కేట్లాగు వలయువారికి వుచితము.

రాజా గోల్డుకవరింగ్ కంపెనీ(రిజిస్టర్డు)
కంట్రోలాపెంటు రోడ్ - మచిలీపట్నం

AMRUTAVANI

జీర్ణశయదాధలు, మలబద్ధము, మూలశంక నివారణకు అమృతవని. 40 రోజులకు రు 2-8-0. అమృతవని డిపో, టి. నగర్, మదరాసు 17.

కుష్ఠు * బొల్లి

బగాలా మేహమువ్రణములు, సెగ, సవాయివ్రణములకు,గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

కేంద్రప్రభుత్వం నుండి 8 లక్షల టన్నుల జొన్నలు

నెలకు 20 వేల టన్నులు రాగలవు

చెన్నపట్నం జూలై 10: మదరాసురాజ్యంలో ఆహార కష్టస్థితిని ఎదుర్కొనుటకు ఇండియా ప్రభుత్వంనుండి మదరాసు ప్రభుత్వం సుమారు 8 లక్షల ఆహారధాన్యాల సహాయ్యము కోరగా కేంద్ర ప్రభుత్వం మొదట 8 లక్షల టన్నులు మాత్రమే వాగ్దానంచేసియుండెను. కేంద్ర ఆహారమంత్రి శ్రీ కె. యం. మున్షీగారు మదరాసువచ్చి స్వయంగా పరిస్థితి పరిశీలించిన ఫలితముగా మరి 2½ లక్షల టన్నుల ధాన్యమును వారు వాగ్దానం చేసిరి. ఇందులో 2 లక్షల 80 వేల టన్నులు బియ్యం, 2 లక్షలు గోధుమలు 1 లక్ష 20 వేల టన్నులు జొన్నలు. ఇండియాప్రభుత్వం వాగ్దానం చేసిన జొన్నల కోటా ఒక లక్ష 20 వేల టన్నులు 6 నెలలకు యివ్వబడినది. ఈ నెలనుండి అందులో 20 వేల టన్నుల జొన్నలు చొప్పున మదరాసుకు రానున్నవి. ఈపరుకువస్తే జొన్నలువాడే ప్రాంతాలలో ఆహారవస్తిడి కొంత తగ్గవచ్చు, అట్టిప్రాంతాలలో యిపుడు తగినంత జొన్నలులేక పోయిన కారణమున బియ్యం యివ్వవలసి యుంటున్నది. జొన్నలువచ్చేయెడల అక్కడ యిచ్చేబియ్యము ఆదాయమగును.

గోధుమల సప్లయి కావలసినంత యుండునని ఆశకలుగుచున్నది కాని కేంద్రంనుండి బియ్యం సప్లయి ఎక్కువయ్యే చిహ్నాలేమాత్రం యింతవరకు కన్పించడంలేదు. శ్రీమున్షీగారు తెలియపరచిన 4 కోట్ల రూపాయల గొట్టంనూతులస్కీము వివరాలను ప్రభుత్వంవారు పరిశీలించు చున్నట్లును దాని విషయమై ఒక నిర్ణయానికి రావటానికి బహుశా రెండు నెలలు పట్టునని తెలుస్తున్నది. ఇట్టిస్కీము యిదివరకే మదరాసు ప్రభుత్వం దక్షిణార్కాడుజిల్లాలో సాగింపు తలపెట్టి యున్నది.

సివిల్ సప్లయిల కమిషనరు శ్రీ హెజ్మాడిగారు రేపు రాత్రి కలకత్తా మెయిలులో విశాఖకు వెళ్ళి అక్కడ ఒక వారం రోజుల పాటు అధికాహారోత్పత్తి, ధాన్యసేకరణ వ్యవహారములు తనిఖీ చేసి వస్తారు.

విద్యార్థుల రేడియో కార్యక్రమం

మదరాసు, రేడియో కార్యాలయంవారు విద్యాసంస్థలకై 1950 జూలై సెప్టంబరు మూడు నెలల కార్యక్రమము తెలుపు గ్రంథము చార్టులు ప్రకటించిరి. ప్రాథమిక, మాధ్యమిక ఉన్నతపాఠశాల లన్నింటికి ఉదయం, మధ్యాహ్నం సాయంకాలం స్కూలుపాఠాలకు సంబంధించిన విషయాలగూర్చిన ప్రసంగాలు, తెలుగు, అరవం ఇంగ్లీషుభాషలలో యేర్పాటుచేసిరి. మదరాసునగరంలో నున్నవారికి బాగా వినబడుటకు అరవం తెలుగు ప్రసంగాలు రెండును 270.3 మీటరులపైన గూడా ప్రసారం చేస్తున్నారు. హిందీపాఠాలుకూడ కార్యక్రమంలో చేర్చిరి. పాఠశాలలందు ఉపాధ్యాయులు దగ్గరుండి యీ కార్యక్రమం వినిపించి బోధచేయుటమంచిది.

నిరుడు అరవప్రాంతాల 150 పాఠశాలలందు, తెలుగుప్రాంతాల 20 పాఠశాలలందు రేడియోలుగలవు. నేడు 258-55 గలవు.

సెమొలినాకు బదులు గోదుమలు

ప్రస్తుతం రేషనులోయుండే రెండు ఔన్సులసెమొలినాభాగమునబదులు సెమొలినా సరుకు లేకపోయేపక్షంలో గోధుమలు యివ్వవచ్చునని సివిల్ సప్లయిస్ అధికారులు రేషనుదుకాణాలవారికి ఉత్తరువు చేసియున్నారు. ఈ ఉత్తరువు నిన్నటినుండి అమలులో వచ్చినది.

హిందీపండితుల జీతాలు

ముఖ్యమంత్రివద్దకు రాయబారం

మదరాసు, జూలై 10: ఆంధ్రరాష్ట్రహిందీ ప్రచారసంఘం, (విజయవాడ) వారి యాజమాన్యమున శ్రీ కొమాండూరి శేషగోపాచార్యులు, ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, వేమూరి ఆంజనేయశర్మ, మల్లాది నరసింహసోమయాజులు, చోయిన నాగేశ్వరరావు పండిట్ అవధానులన్, మహాలింగంగార్లు హిందీ పండితుల వేతనములు, పిరియడ్లు నిర్ణయము మొదలగువాని విషయమై నేటి ఉదయం మద్రాసు ప్రభుత్వపు ముఖ్యమంత్రి, శ్రీ పి. కుమారస్వామి రాజాగార్ని మద్రాసులో వారి గృహమందు కలుసుకొని ఒక మెమోరాండమును సమర్పించిరి. ముఖ్యమంత్రిగారు మెమోరాండములోని విషయములను శ్రద్ధతో ఆలకించి తగుసహాయము చేయుదుమని చెప్పిరి.

మెమోరాండములో హిందీ భాషనురాజ్యాంగ పరిషత్తురాజకీయభాషగ ఆమోదించినది కావున హిందీభాషను విద్యార్థులు, త్వరలో అభ్యసించుటకు వారమునకు కనీసము నాలుగు పిరియడ్లు ఇవ్వవలెననియు, దీనిని పరిషత్ విషయముగచేయవలెననీ హిందీ భాషా బోధనమ సక్రమముగ జరిపించుటకు కొందరు హిందీ సూపర్వైజర్లను నియమించ వలెనని కోరిరి.

హిందీ పండితులకు గ్రేడ్ I స్కేలు పొందుటకు హయ్యరు ఫారములలో సామాన్యముగ 17 గంటలపని ఉండెను. కావున తెలుగు, సంస్కృతి పండితులవలెనే ప్రతి హైస్కూలునకు ఒక్కొక్క మొదటి గ్రేడ్ హిందీ పండితుని నియమించవలెననియు, హిందీ ప్రచారక ట్రయినింగుపొందు విద్యార్థులందరికు వెలకు 40 రూపాయిల చొప్పున స్టయిఫండు ఇవ్వవలెననియుతూడ విజ్ఞప్తిలో కోరిరి.

ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల ఇబ్బందులు

ప్రభుత్వానికి నర్సారావుపేట తాలూకావారి విన్నపం

నర్సారావుపేట, జూలై 7: ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులు యీ వారమున యిచ్చుట డి. వి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైనారు. కొందరికి గత ఫిబ్రవరి నుండి, మరి కొందరికి యీ సంవత్సరము మొదటినుండి జీతములు రానందున చాలా యిబ్బందులకు లోనగుచున్నారనీ, కనుక వెంటనే జీతములు పంపవలెననీ ప్రభుత్వమును కోరుతూ తీర్మానించారు.

పట్టణములలోని పుపాధ్యాయులకు చెక్కులుపంపు విధమున తమ జీతములను మనియార్డరుల ద్వారానాగాక చెక్కులు పంపవలెననికూడా తీర్మానించారు.

పెందుర్తి ఫిర్కా అభివృద్ధి సంఘ సమావేశం

సబ్బవరం, జూలై 7: పెందుర్తి ఫిర్కా, అభివృద్ధిసమావేశం నిన్న నిక్కడ విశాఖపట్నం జిల్లా కలెక్టరు వి. కె. రావుగారి అధ్యక్షతను జరిగింది. పలువురు జిల్లా ఆఫీసర్లు దిగువ ఆఫీసర్లు, శాసనసభ్యులు, దిగువుర్తి వెంకటరామస్వామిగారుహాజరైనారు. ఫిర్కా అభివృద్ధి అధికారి యం. కామేశ్వరరావుగారు, ఫిర్కాలో, ఇంతవరకు జరిగిన పని వివరించారు. 1950-51 సం॥రంలో, పెందుర్తిలోని హరిజనులు ఇండ్లు కట్టుకొనుటకు స్థలం మంజూరుచేసి, అప్లికేషను ఎంక్వైరీ చేయుటకు తీర్మానించారు. ఫిర్కాలోని 13 గ్రామాలలో, ప్రజలు కట్టిన స్కూలు బిల్డింగులలో గొరపల్లి అక్కిరెడ్డిపాలెం, పేపగుంట, జెర్రిపోతులపాలెం, ముదపాక గ్రామాలలోని బిల్డింగులు, బోర్డువారు స్వాధీనపర్చుకొని అవసరమైన మరమ్మత్తులు చేయాలనీ— పెందుర్తిలోని బోర్డు ఎలిమెంటరీస్కూలు - మిడిల్ స్కూలుగా మార్చుటకు గాను ప్రజలు రూ. 2000/-లు విరాళముగా ఇచ్చుటకు ఖరారు చేసినందున, ఆ విషయం బోర్డువారు జిల్లా విద్యాశాఖాధికారి విమర్శించి ఏర్పాటుచేయాలనీ, పిలున్నన్ని సబ్సిడీ నూతులు, ఫిర్కాకు, కలెక్టరుగారు శాంక్షను చేయాలనీ ఫిర్కాగ్రామాలలోని 5 కోఆపరేటివు సొసైటీలకు రేషనుషాపులు కలెక్టరుగారు ఇవ్వాలనీ తీర్మానించారు.

సబ్బవరంఫిర్కాలో అభివృద్ధి

ప్రణాళిక అమలు

సంఘసమావేశం ముగిశాక, సబ్బవరం ఫిర్కాలో అభివృద్ధి ప్రణాళికకు దిగువుర్తి వెంకటస్వామి (ఎం. ఎల్. ఎ.) గారు ప్రారంభోత్సవం జరిపారు. జిల్లాకలెక్టరు అధ్యక్షత వహించారు. కామేశ్వరరావు, రామస్వామి, కోరుకొండ బుచ్చిరాజు, పసుమర్తి వీరభద్రస్వామి(ఎం. ఎల్.సి.)గార్లు ప్రణాళిక ఉత్కృష్టతను వివరించుచు ఉపన్యసించారు. జనగమన, ప్రార్థనతో సభ ముగిసింది.

పిమ్మట కలెక్టరుగారి అధ్యక్షతను వనమహోత్సవసభ జరిగింది. పలువురు ఉపన్యసించిన పిమ్మట బంగార్రా ఆవరణలో కలెక్టరుగారు జిల్లా ఉద్యోగులు కొబ్బరిచెట్లు నాటారు. పిమ్మట అతిథులందరికి అల్పాహారం విందు జరిగింది.

గుత్తిపట్నంలో ఆహారపరిస్థితి

గుత్తి, జూలై 7: ఈ వూళ్ళో బియ్యం 1 ఔన్సు తక్కించి యిచ్చుట మొదలైనది. గోధుమ, బియ్యం స్టాకులులేవు. కొత్త వడ్లు మాత్రము వున్నవి. అవి 14 ఔన్సులు ఇస్తున్నారు. వీటిని ఎవరూ తీసికొనుటలేదు. తహసీల్దారుగారిని సందర్శించి అడుగగా, ఇంతవరకు బియ్యంనచ్చు సూచనలేమీ లేవనీ కొంత గోధుమ మాత్రం మద్రాసునుండి రావచ్చునని అన్నారు. గుంతకల్లుకు గోధుమలు అప్పుడే వచ్చినవని తెలిసింది.

మంత్రివర్గ సమావేశం

చెన్నపట్నం, జూలై 10: మద్రాసు మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి కుమారస్వామిరాజాగారి అధ్యక్షతను నేడు మంత్రివర్గ మందిరమున సమావేశమయ్యెను. రాబోవు శాసనసభ సమావేశంలో మలబారు రైతులు చట్ట సవరణలు, ఇంటి అద్దెలబిల్లు, ప్రాథమిక విద్యాపన్ను బిల్లు, మతాదాయాలబిల్లు ప్రవేశపెట్టుటకు తీర్మానించిరి.

27 వ తేదీన మరల మంత్రివర్గం సమావేశమై గవర్నరుగారి ప్రసంగ పాఠములను, మంత్రివర్గ విధానమునుగూర్చి చర్చించును.

మలబారు రైతుచట్ట సంస్కరణబిల్లు

చెన్నపట్నం, జూలై 10: మలబారు రైతు చట్ట సంస్కరణబిల్లు వారంరోజులలో ప్రకటించబడగలదు. భూమిదున్నే రైతుకు ఇదివరకు మూడువంతేఅని ఉండగా ఇప్పుడు సగము ఇవ్వవలెనని నిశ్చయించబడెననియు, 12 ఏళ్లుగా భూమిపైఉన్న రైతును, సాధారణంగా తొలగించరాదనియు, భూమియజమాని తన కుటుంబపోషణనిమిత్తం భూమిని స్వంతి వ్యవసాయమునకు తీసుకోవచ్చుననియు సవరణలు రానున్నవని లాశాఖామంత్రి సూపవిమీనన్ గారు నేడు పత్రికా ప్రతినిధులతో తెలిపిరి.

సభలు సమావేశాలు

కవిరాజ వైద్యమండలి 8. వ సర్వసభ్య సమావేశము బళ్లారిచరకాశ్రమంలో యీ నెల 16 సాయంత్రము 4గంటలకు జరుగుతుంది.

రాష్ట్రంలో పసుమహోత్సవం

సూర్యాపేట

గతబుధవారంనాడు యిక్కడివనదాహోత్సవం వైభవంగ జరుపబడింది ఈ సందర్భం పోలీసుపట్టణంలో సుమారు 500 మొక్కలునాటబడినవి. స్థానికపోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు జి. నరసింహారావు, నల్గొండజిల్లా కాంగ్రెస్ సంఘఅధ్యక్షులు ఉమ్మెత్తలశేషరావు, గార్లు తదితర ప్రభుత్వోద్యోగులు, తాలూకా కాంగ్రెస్‌వారు పురప్రముఖులు యీఉత్సవం లోపాల్గొన్నారు.

ధర్మవరము

1 తే నుండి యింతవరకు ఈయూరిలోను తాలూకా గ్రామములలోను చెట్లునాటు కార్యక్రమము చక్కగా నడిచినది. తాలూకాఫీసు మేజస్ట్రీట్, మున్సిఫ్ ఆఫీసు ప్రాంగణములందు 100 చెట్లు నాటబడెను.

గుంటూరు

7 తే ఉదయం హేమలతా టెక్‌స్టయిల్సువారి ఆవరణలో వనమహోత్సవం జరిగింది. కలెక్టర్ స్థానే వ్యవహరిస్తున్న రామానుజదాసుగారు మొదటిమొక్కను నాటారు. రామానుజదాసు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు రామచంద్రరావు, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటరామన్, జిల్లావ్యవసాయ శాఖాధికారి; యం.రామమూర్తి, డిమాన్‌స్ట్రేటర్ పి. రామనాథంగార్లు కొకానిలో శ్రీ మల్లికార్జున క్షేత్రంలో వనమహోత్సవం జరిపి నంబూరివద్దనున్న 'హేమలతా టెక్‌స్టయిల్సు'కు వెళ్ళారు. అచ్చట మిల్లు తరపున మద్ది సుదర్శనం, మిస్టర్ రొడీ యూరిస్ గార్లు కలెక్టర్ గారికి ఘనమైన స్వాగతం యిచ్చిరి. నూలు తృప్తికరంగానే తయారు కావచ్చుననియు, మిల్లు ప్రారంభము బహుశా ఆగస్టు 15 తే కావచ్చునని మిల్లు అధికారులు కలెక్టర్ గారికి మనవిచేసిరి. స్వ. వి.

చిన్నగంజాము

చిన్నగంజాము పంచాయతీ బోర్డువారు 6 వ తేదీన వనమహోత్సవము జరిపిరి. చీరాల డిప్యూటి తాసీల్దారు కె. లక్ష్మయ్యనాయుడు గారు ప్రారంభోత్సవము గావించిరి. పొట్టి రాఘవసుప్త, బలివేన సుబ్బారావు, లక్ష్మయ్య నాయుడుగార్లు చిన్నగంజాం హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు, తదితర గ్రామస్థులు ఊరేగింపుతో వెళ్లి, మార్కెట్టు వద్ద వివిధగరకములైన 250 మొక్కలను నాటిరి.

విజయనగరం

విశాఖపట్నం జిల్లా కలక్టరు వి. కె. రావుగారిచే గత 7 వ తేదీన "సత్యవతీదేవి" పార్కులో వనమహోత్సవం జరుపబడినది. పురపాలకసంఘాధ్యక్షులు వి. రామసింగ్‌గారు, పి. ఎల్. ఎన్. రాజు నారాయణం సంకటనలమాజీ, తిరుమలై (సబ్ కలక్టరు) పి. అప్పిరెడ్డి (కవిమహనరు) మొదలగు ప్రముఖులంతా వనమహోత్సవములలోపాల్గొన్నారు. ఈ సందర్భంలో పురపాలక సంఘ ఆధ్వర్యాన సుమారు 700 మొక్కలు నాటబడ్డాయని తెలుస్తుంది.

గుంటూరు

ఈ జిల్లా సైన్యోద్యానితుల సమావేశము నిన్న జరిగింది. కొత్త సంవత్సరానికి అధ్యక్షుడుగ పాములపాటి కృష్ణయ్యచౌదరి, ఉపాధ్యక్షుడుగ డా॥ వి. యస్. గోపాలకృష్ణన్, కార్యదర్శిగ జె. యం. దాసన్, కోశాధికారిగ ఆర్. మధుసూదనరావుగార్లను ఎన్నుకొన్నారు.

ఈ పురపాలకసంఘ శానిటరీ యిన్స్పెక్టర్లు ఒకసంఘం ఏర్పాటు చేసుకొన్నారు. దానికి ఎ. గురునాథరావుగారు అధ్యక్షుడుగ, బె. మస్తాన్‌రావుగారు ఉపాధ్యక్షుడుగ, కె. వరదరాజన్ చౌదరిగారు కార్యదర్శిగ, వి. విశ్వనాథంగారు కోశాధికారిగ ఎన్నికఅయారు.

బూరవల్లి

ఈవూరి వాస్తవ్యులు శ్రీ పోలాకి శ్రీనివాసరావుగారికి ఉప్పాడ బాలచంద్ర పబ్లికేషన్సు అందు స్వతంత్రా కార్పొరేషను వారు జూన్ 25-న రూ 116/-లు పారితోషికమిచ్చి "బాలబంధు" అను బిరుదము నొసంగి సన్మానించినారు.

నరసాపురం

నరసాపురం సర్కిల్ డిప్యూటి ప్రొహిబిషను ఆఫీసరు, అసిస్టెంటు ప్రొహిబిషను ఆఫీసరు, పెనుగొండ ప్రొహిబిషన్ సబు యిన్‌స్పెక్టరుగార్లు కొంత సిబ్బందితో జూలై 6 న అత్తిలి మండలంలోవున్న పాలూరు అనే గ్రామము రెయిడుచేసి 29 కడవలలో సుమారు 360 గాలనులు వూట, 6 జాడీలలో 17 గాలనుల 8 డ్రాములు కాపుసారాయి కొన్ని సారా తయారుచేయు పరికరములు అత్తిలి కాలువగట్టున 30 డ్రాములు సారాయి, ముగ్గురు త్రాగిన మనుష్యులను పట్టుకున్నారు.

ఆచంట

స్థానిక శ్రీ రామేశ్వరస్వామి, శ్రీ మదనగోపాలస్వాములు దేవాలయములలోనూ నర్సాపురము సబ్‌కలెక్టరు యస్. చిదంబరం తమ సిబ్బందిగార్లువచ్చి, హరిజనదేవాలయ ప్రవేశము జరిపించారు. హరిజనులు తండోపతండములుగా వచ్చి దేవునిదర్శనము చేసుకొన్నారు.

మార్టేరు

ఈ నెల 7 వ తేదీన మార్టేరు వేణుగోపాల హైస్కూలులో ఉపాధ్యాయ, విద్యార్థి సంఘములు కలసి బండారు వెంకటనారాయణగారి అధ్యక్షతను వనమహోత్సవమును జరిపిరి. మార్టేరు అగ్రికల్చరల్ ఫారములో డిమాన్‌స్ట్రేటరు యం. రామలింగేశ్వర రావుగారు ప్రారంభోత్సవమును జరిపిరి. ఈవారంలో మొత్తం మార్టేరు గ్రామములో 1116 మొక్కలు నాటిరి.

శనివారపుపేట

శనివారపుపేట గ్రామకాంగ్రెసు సంఘమువారి యాజమాన్యమున యీ నెల 7 వ తేదీ ఉదయం గాంధీ మైదానములో శ్రీమాన్ పీసపాటి అప్పలాచార్యులుగారు (కోఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షుడు) నేరేడు మొక్కలను నాటుటతో వనమహోత్సవమును ప్రారంభించిరి.

హిందూపురం

ఈ నెల 6 వ తేదీన ఇచ్చట జరిగిన ఒక సమావేశంలో 'బాపూవనవిహారసంఘము' నొకదాన్ని స్థాపించారు. కల్లూరు సుబ్బారావు, (యం. యల్. ఏ.) గారు అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి. ఇంకను కార్యవర్గములో ఈ క్రింది సభ్యులు గలరు.

ఈ సంఘంలో సభ్యులుగా చేరడానికి వార్షిక రుసుము పదిరూపాయలు చెల్లించవలయును. హిందూపురంలో ఒక తక్కని ఉద్యాన వనములోగూడిన పెద్ద తోపును ఏర్పాటు చేయవలెనని, అందుకై వలసిన భూమిని స్థానిక ప్రాతిపదిక విద్యా శిక్షణాలయమువద్ద ఏర్పాటు చేసి, అందులో ఒక పెద్ద బావిని త్రవ్వించి, ఇంకనూ వలయు ఏర్పాట్లు చేయవలెనని నిర్ణయించినట్లు తెలిసినది.

తుమ్మపూడి

తుమ్మపూడిలో వనమహోత్సవము 6 వ తేదీన జరుపబడినది. గ్రామస్థులు గ్రామబజారులలో ఊరేగింపుతో ధర్మతోపుకు వెళ్లిరి. అచట వాసిరెడ్డి కోదండరామయ్య గారు మొక్కలునాటుట ప్రారంభించిరి. సూర్యదేవర సంజీవరాయణంగారు వనమహోత్సవము జరిపించి తోపులో 68 మొక్కలు నాటించిరి.

తాడేపల్లిగూడెం

అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు వడ్డాది నరసింహస్వామిగారు వనమహోత్సవ సందర్భమున, ఈ తాలూకాలోని ఆరుఫీర్కాలకు వారిసిబ్బందిమెన్, పేస్ట్రీలద్వారా "పచ్చటాకు రొట్టయిచ్చే మొక్కలను" అయాగ్రామ పెద్దలకు పంచిపెట్టించిరి.

పెంటపాడు గ్రామంలో డిప్యూటీకలెక్టరు యం. వి. పరసయ్య నాయుడుగారి ఆధ్వర్యమునజరిగిన వనమహోత్సవంకు తాలూకా డిమాన్‌స్ట్రేటరుగారు కొన్ని మొక్కలను,విత్తనములను పంపిరి. తాలూకాలోని అన్నిగ్రామాలలోజరుగుచున్న వనమహోత్సవములకు హాజరై ఉత్సవప్రాముఖ్యతను గూర్చి రైతాంగమునకు తెల్పిరి.

ఆంధ్ర సారస్వత పరిషత్తు రాత్రిపాఠశాల స్థాపన

వయోజన విద్యాప్రచారమునకు శుభవీడుగ్రామంలో ఏర్పాట్లు

హైదరాబాద్, జులై 9: ఖమ్మం తాలూకాలోని శుభవీడు గ్రామములో గత ఆదివారంనాడు లక్ష్మీ నర్సింహారెడ్డిగారి అధ్యక్షతను ఆంధ్ర సారస్వత పరిషత్తు సమావేశము జరిగినది. పరిషత్తు ఆశయములగూర్చి, కొనసాగించుచున్న కార్యక్రమము గురించి, వయోజన విద్యాప్రచారము గురించి, స్థానికప్రముఖులగు నారాయణగారు, ప్రధానోపాధ్యాయులు డా॥ రంగాచార్యులు, మహమ్మదు ఖాసింఖాన్ పాఠశాల ఉపాధ్యాయులు ఉపన్యసించారు.

సమావేశానంతరము రాత్రిపాఠశాల ప్రారంభింపబడి, వయోజన విద్యాప్రచార కార్యక్రమమును కొనసాగించుటకు నిశ్చయింపబడినది.....

సారస్వత సమావేశం

బీటీపేట శాఖాధ్యక్షులగు కాళ్ల గోపాలకృష్ణాచారిగారు తదితర సభ్యులు గత మంగళవారంనాడు కంచర్ల మల్లారెడ్డిపేటకు వెడలి అచట సుదర్శనరావు బట్వారీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశము జరిపి, ప్రజలకు, యువకులకు పరిషత్తు ఆశయములు, చేయుచున్న కృషి బోధించి ఉపశాఖ నేర్పరచి కొంతమంది విద్యార్థులను పరీక్షలలో పాల్గొనుటకు సిద్ధము చేశారు.

ఖమ్మంమెట్టు గాంధీ పార్కులో రేడియో భవనం

ఖమ్మంమెట్టు, జులై 9. - ఇక్కడి రిక్కా బజారులోని గాంధీ పార్కులో చాడవరపు కృష్ణయ్యగారు, వారి కుమారుడు శ్రీ॥ శ్రీ॥ భీమయ్యగారి జ్ఞాపకార్థము రేడియో భవనం కట్టుటకు శంఖు స్థాపన గావించారు. ఖమ్మం డిప్యూటి సివిల్ పరిపాలనాధికారి కె. కృష్ణమాచారిగారు రేడియో భవనానికి శంఖు స్థాపన చేశారు. కొలిపాక వెంకట క్రిష్ణరావుగారుజండావందనం చేశారు. వనమహోత్సవ ఏడవదిక కార్యక్రమంగా గాంధీ పార్కులోనూ, గుట్టల బజారులోనూ, మొక్కల్లు నాటబడినవి. ఈ మహోత్సవములో సుగ్గల అక్షయలింగంగుప్త,మానికొండ బుచ్చయ్య, గెల్లా కేశవరావు, కతారు అప్పారావు, డాక్టర్ రామచంద్రరావు, కోనాపట్టాభి రామయ్య మున్నగు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. హైస్కూలు విద్యార్థులూ, హైస్కూలు ఉపాధ్యాయులూ, పాల్గొనటంలో ఉత్సవం అతి వైభవముగా జరిగింది. (స్వ. వి.)

రైల్వేపనివారల నాయకుల రాక

గుంతి, జూలై 7: ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషను కార్యదర్శి గురుస్వామి, టి. వి. ఆనందన్, ఎస్. ఎ. జలీల్ రంగరాజుగార్లు నిన్న నిక్కడికివచ్చారు. రైల్వేస్టేషను ఎదుటి మైదానములో వేణుగోపాల్ గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ఆనందన్, గురుస్వామి, ప్రకాశంగార్లు యూనియన్ ఆవశ్యకతను, గార్డులు, స్టేషనుమాస్టర్లు మొదలైన పలు అసోసియేషన్లు ఉండుటవలని నష్టములు గురించి ప్రసంగించారు.

ఆదోని

వనమహోత్సవవార సందర్భంలో మునిసిపల్ ఉద్యోగులు సుమారు 50 మొక్కలను, హైస్కూలువారు సుమారు 60 మొక్కలను నాటిరి.

ఎమ్మిగనూరులో జి. ఎం. శరభన్నగారి ఆధ్వర్యాన వనమహోత్సవమీ అతివైభవంగా జరిగింది.

వాయిల్‌పాడు

వాయిల్‌పాడు తాలూకా తహసీల్‌దారు వి. సి. నరసింహాచార్యులుగారు వనమహోత్సవాన్ని వైభవంగా జరిపిరి. అధికారులు అనధికారులు స్థానికోన్నత పాఠశాల, ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులతోపాటు మేకతాళములతో "మొక్కలను నాటండి" చెట్లను "పెంచండి" అను నినాదములతో గొప్ప ఊరేగింపు జరిపిరి. అనంతరము బోర్డు హైస్కూలు అవరణములో మదనపల్లి సబ్‌కలెక్టర్ యస్. విశ్వనాథన్ గారి యాజమాన్యమున బహిరంగసభ జరిగెను. అధ్యక్షులవారు, పి. రంగయ్యనాయుడు, కుమారశర్మ, శేషమరాజు, తాళంకిసురుయూర్తి శ్రేష్ఠి,పంచాయితీబోర్డు అధ్యక్షుడు మొదలగు వారుమాట్లాడినపిదప సబ్‌కలెక్టరుగారు రెండు మామిడి మొక్కలను పాఠశాల ఆవరణమునంగు నాటిరి. యమ్. మునిచంద్రరావుగారు (డి. యస్. ఒ.) వందనసమర్పణ మొనర్చుటతో సభ ముగిసెను. తరువాత తాలూకాఫీసు ఆవరణములో మొక్కలను నాటుట నీరుపోయుట గ్రామచావడిలో మొక్కలు నాటుట జరిగినది. మొత్తము 500 మొక్కలు నాటబడెను.

కమలాపురము

కమలాపురము డిప్యూటి తాసిల్దారు కచేరీ ఆవరణలో "వనమహోత్సవ" సందర్భమున 6 వ తేదీ వుదయం, చెట్లు, మొక్కలు నాటబడెను. డిప్యూటి తాసిల్దారు గారు ఒక సమావేశములో "వనమహోత్సవ" ముఖ్యోద్దేశ్యములను ప్రజలకు తెల్పిరి. పంచాయతీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కడప అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటరు, తదితర ప్రముఖులు, ఉద్యోగస్థులు హాజరైరి.

ప్రకటన

నాకు కమ్యూనిస్టు పార్టీతో ఎలాంటి సంబంధములేదు. నేను కమ్యూనిస్టు పార్టీ మెంబరును కాదు. ఇట్లు,
మాదినేని వెంకటప్పయ్య వ్రాలు.
దావులూరు గ్రామం.

ప్రకటన

కాఫీ డీలర్లు మాతో వ్యాపార సంబంధము పెట్టుకొన్నచో, తమ ఆదాయమును హెచ్చించుకొనగలరు. మాకు వెంటనే వ్రాయండి. బాక్సు నం. 5/1127 రు C/o ఆంధ్రపత్రిక, మదరాసు.

కావలెను

గొప్పరకం అందమైన సచిత్రమగు క్యాలెండర్లకు ఆర్డర్లను సంపాదించుటానికి ఏజంట్లు కావాలి. National Calendar Manufacturing Co. Howrah.

అమ్మకము

జర్మన్ సోడాగాస్ సిలెండరు 20 పౌ॥ల గాస్‌తో ఖరీదు రు 100/-లు 50 పౌ॥ల అమెరికన్ రు 130/- బూట్సు, రోడియో వగైరా సామాగ్రి, ధరల జాబితాకు వ్రాయండి. Mukherjee & Sons. 8, Ezra Street, Calcutta. 1.

ప్రకటన

ది విజయవాడ కో - ఆపరేటివు బిల్డింగు సొసైటీ లిమిటెడ్ నెం. H 1621 రు, కరెంటు అకౌంటుకు ప్లాటుల నిమిత్తము సొమ్ము చెల్లించినవారుప్లాటులరిజిస్టరునిమిత్తం 20-7-50-న లేదిలోగా పేరు, తండ్రి పేరు, కులం,వయస్సు, అడ్రసులు ప్రెసిడెంటుగారి పేర,

రేడియో

జులై 13 గురువారం

విజయవాడ

ఉ. 7 వా॥ 7-15 ఎస్. పి. వసంతకోకిలం (రి.) 7-30 మేడూరి నరసింహారావు వీణ. 7-15 వయొలిన్ యుగళము. నిలయ విద్వాంసులు. 8-30 హేమాద్రి వెంకటేశ్వరశాస్త్రి, 12-30 మ్యూజిక్ పాఠశాలా విద్యార్థులకు. 1 నాగస్వరం (రి.) 1-50 వా॥ 2 వయొలిన్. నిలయ విద్వాంసుడు. 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు. 5-30 హేమాద్రి వెంకటేశ్వరశాస్త్రి. 6-20 గీతమంజరి (రి.) 6-30 గ్రామస్థులకు. 7 వా॥ 7-15 గ్రామస్థులకు, 7-30 తారావళము (రి.) 7-45 కర్షకునిపాలిటి కల్పతరువు. చీడపురుగుల నిర్మూలన పరికరాల ప్రసంగము. 8 ఎందుకోసము. రూపకము. 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా. 8-30 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు (రి.) 9-15 కె. ఎల్. సైగల్ (రి.) 9-30 మేడూరి నరసింహారావు వీణ.

మద్రాసు (ఎ)

ఉ. 7 స్వాగతము. 8-30 కె. ఎమ్. బుల్ మజీద్. 8-15 ఉదయ సంగీతము (రి.) 8-30 'బి' వలె. 1 'బి' వలె. 1-50 సినిమా సంగీతము (రి.) 2-10 'బి' వలె. [illegible] దంబుమ (రి.) 5-30 కె. ఎల్. జగన్నాథం. నాగస్వరం. 6-20 వి. పెరుంజేవి. [illegible] నిలయ విద్వాంసుడు. 7-45 [illegible]మంజరి (రి.) 8 'బి' వలె. 8-15 రాగం, తానం, పల్లవి-ద్వారం వెంకటస్వామి నాయుడు. వయొలిన్. 9-30 'బి' వలె.

మద్రాసు (బి)

ఉ 7 వార్తలు. 7-15 వైకం సరస్వతి (రి) 7-30 (ఎ) వలె. 8-30 టి. ఎస్. మణి వయొలిన్. 12 కార్మికులకు; 12-30 మిడిల్ స్కూళ్ళకు. మ 1 మహిళామండలి. 1-30 (ఎ) వలె. 1-40 సినీమా రికార్డులు. 1-50 వార్తలు. 2 చిల్డ్రెన్ నిలయవిద్వాంసుడు. 2-15 హైస్కూళ్ళకు. 2-45 (ఎ) వలె. 4 ఎలిమెంటరీ స్కూళ్ళకు. 4-30 (ఎ) వలె. 5-30 (ఎ) వలె. 6-20 సాయంసంగీతము (రి) 6-30 గ్రామస్థులకార్యక్రమము. 7 వార్తలు, 7-15 గ్రామస్థులకు. 7-30 గ్రామోత్సవ: కొలను, కోవిల-దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రసంగము. 8 కర్ణాటక జానపద గేయాలు. 8-15 (ఎ) వలె. 9-30 టి. యస్. అనంతగోపాలన్. 10 సినిమా రికార్డులు.

హైద్రాబాద్

[illegible] 7 వార్తలు. 7-15 యం. వెంకట [illegible] 7-15 యం. వెంకటరాజు. 8-30 [illegible]పురి భజన. సుమతీముటాట్కర్ [illegible] మంజూర్ అహ్మద్. 12-30 [illegible]ము 1 డి. వి. పలూస్కర్ [illegible]ర్ (రి) 1-10 కదం [illegible] భానుమతి (రి) 1-50 వా॥ [illegible]ర్ సారంగ్ సుమతీ ముటా[illegible]. 5-20 దాద్రా. మంజూర్ అహ[illegible]ద్ 5-30 స్త్రీల కార్యక్రమం, 6-20 [illegible]తీ ముటాట్కర్; 6-45 గ్రామసీమ. [illegible]-30 కమలారాఘవన్. 9-45 ఫిల్మ్ కమోనీ రికార్డులతో ఈ రాత్రిన కళ (రి)

సస్యాభివృద్ధి స్కీములు

ఆంధ్రలో 4 అరవదేశంలో ప్రభుత్వం వారు మంజూరుచేసిరి.

మదరాసు, జులై 10: మదరాసు మంత్రివర్గ ఉపసంఘంవారు నిన్న ప్రధాని అధ్యక్షతను సమావేశమయి మొత్తం రూ. 8,73,619 వర్షరద్యోయ్ అరు సస్యాభివృద్ధి స్కీములు మంజూరు చేసిరి. అందు రెండు గుంటూరు కృష్ణా జిల్లాలలోనివి రూ 4½ లక్షల విలువగలవి, మిగిలినవి అరవ జిల్లాలలోనివి.

1. గుంటూరుజిల్లా పల్నాడు తాలూకాలో ఆత్మకూరు చెరువు పెద్దది చేయుటకు రూ 20, 31, 00. దీనివల్ల 350 ఎకరాలు అదనంగా సాగయి 175 టన్నులు బియ్యం పండును.

2. కృష్ణ జిల్లా దివి తాలూకాయందు తల[illegible]డ దీవి కాల్వ పెంచుటకు రూ 2,39,740 [illegible]వల్ల 880 టన్నులు బియ్యం అదనంగా [illegible]ను.

3. గుంగల్పట్టు జిల్లా పాన్నేరి తాలూకాలో [illegible] చానలికడ్డపై ఆనకట్ట కట్టుటకు రూ [illegible],880. దీనివల్ల 259 ఎకరాలు అదనంగా [illegible]గయి [illegible]నా 130 ట. పండును.

4. [illegible]ర్కాటు జిల్లాలో మదకసందల ఆనకట్టపై ఎనిమిది చెరువులకు నీటి కాల్వలు [illegible]టుటకు రూ 2,73,280 ఖర్చు. [illegible] టన్నులు [illegible]నా పండును.

5. [illegible]ధపురం జిల్లాలో వాగాయి [illegible]ల్వలు పెంచుటకు రూ 49,700 దీనివల్ల 880 ట. అదనంగా పండును.

6. కోయంబత్తూరు జిల్లాలో కత్తంగన్ని చెరువు మరమ్మత్తునకు రూ 27,989 ఖర్చు. సాలీనా 30 టన్నులు అదనంగా పండును.

జనరలు లూసియస్ క్లే

న్యూయార్కు, జులై 10: బెర్లిన్‌లోని అమెరికను ప్రాంతానికి మిలిటరీగవర్నరుగా పనిచేసిన జనరలు లూసియసు డి. క్లేమన్యూయార్కు గవర్నరయిన థామస్ డ్యూయీ న్యూయార్కు రాష్ట్ర సెనెటరుగా కమిషనర్ న్యాయశాఖగా నియమించారు. తమ కమిషనరుగా స్వస్థులదాడికి రక్షణలు ఏర్పరచడం. అధ్యక్షునికి జీతంలేదు.

రాపూరు తాలూకాలో కాంగ్రెసు ఎన్నికలు

లోగడ జరిగినవే సక్రమమని నెల్లూరు మున్సిఫ్ కోర్టులో దావా

నెల్లూరు, జులై 10: నెల్లూరు జిల్లా, రాపూరు తాలూకాలో లోగడ పి. వి. ఎస్. రెడ్డి గారు ప్రకటించిన కాంగ్రెసు పంచాయితీ దారుల జాబితాను సక్రమమైనదిగా నిర్ణయించ వలసినదని, కొత్తఎన్నికోద్యోగిని నియమించి ఈ 12 వ తేదీన పోటీఎన్నికలు జరుప కుండా అఖిల భారత, ఆంధ్ర రాష్ట్ర, జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షు కార్యదర్శులపై శాశ్వత ఇంజంక్షను జారీచేయ వలసిందని కొందరు నెల్లూరు జిల్లా మున్సిఫ్ కోర్టులో దావా వేశారు. హియరింగు రేపటికి వాయిదా పడింది. (స్వ. వి.)

కార్పొరేషన్‌కు అదనపు గ్రాంటు

మంత్రులవద్దకు డిప్టీమేయరు రాయబారం

మదరాసు, జులై 11: కార్పొరేషనురాయబారవర్గం నిన్న సాయంకాలం మంత్రివర్గము వద్దకురాయబారంవెళ్ళి నగరవాసులకు ఎక్కువ సౌకర్యములు కుదుర్చుటకు డబ్బుచాలదు. కనుక సాలీనా 15 లక్షల గ్రాంటు 5 సం॥ల వరకు యిమ్మనికోరిరి. పైగా మార్కెటులో ఋణం చేసుకొనుటకు అనుమతించి, పన్నుల రాబడి ఎక్కువ చేయుటకు కొన్ని సూచనలు చేసిరి.

రాయబారవర్గమునకు డిప్టీ మేయరు రాజా బహదూరుగారు నాయకులు. కమిషనరు సి. నరసింహం, డా॥ యు. కృష్ణరావు, ఎం. రాధాకృష్ణపిళ్లై, ము. ఇబ్రహీం, డా॥ఎ. కృష్ణస్వామి, సి. పార్థసారథి నాయకరు గార్లు సభ్యులువచ్చిరి.

ప్రధానమంత్రి, డా॥ రాజను, భక్తవత్సలం, గోపాలరెడ్డి, మాధవమీననుగార్లు మంత్రులు విన్నపమును స్వీకరించిరి. స్థానిక శాఖమంత్రి చంద్రమౌళిగారికి జ్వరం గనున్నందున రాజాలక పోయిరి.

కార్పొరేషను విన్నపంలో ప్రభుత్వ భవనాలమీద ఆస్తిపన్ను రూ 6 లక్షలు మాత్రమే వసూలగుచున్నవి. దాన్ని రెండింతలు పెంచుటకు అనుమతించాలని, రోడ్ల గ్రాంటు ఎక్కువ యివ్వాలని, విశాఖపట్నం రాబడి నుండి నూటికి 90 కాక 97½ వరకు యివ్వాలని, ప్రాథమిక విద్యకు 27 లక్షలు ఖర్చగుచుండగ ప్రభుత్వం 7½ లక్షలే యిస్తున్నది కనుక యెక్కువ యివ్వాలని కోరబడెను.

"భారత రాజ్యాంగం ప్రజాస్వామికవ్యవస్థ స్థాపనకు కీలకంగ నుండజాలదు"

సోషలిస్టు మహాసభ తీర్మానం: వార్షిక సమావేశంలో జయప్రకాశ్ ప్రభృతుల విమర్శ

మదరాసు, జులై 10: "భారత రాజ్యాంగము సంగ్రహముగను, విస్పష్టముగను లేకపోవుటేగాక అందులో చాల ప్రజాస్వామిక విరుద్ధమైన షరతులు వున్నందున ప్రజాస్వామిక సంస్థాపనకు కీలకముగ వుండ తగినదిగ లేదు. ప్రజాతంత్ర సమాజ వ్యవస్థా స్థాపనకు సరియైన ప్రజాస్వామిక మార్గములను అన్వేషించి ప్రజలు తమ హక్కులు, స్వాతంత్ర్యము నుగురించి జాగ్రత వహించవలెనని హెచ్చరించుచున్నారు." అని శ్రీ ముకుంద బెహారీలాల్ ప్రతిపాదించిన తీర్మానమును సోషలిస్టు పార్టీ మహాసభ ఆమోదించెను.

సోషలిస్టుపార్టీ రివ వార్షికసమావేశము ఇవ్వాళ ఉదయం మరల కూడినప్పుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కొన్ని వాక్యములను పార్టీలో చేర్చుకొనుటగురించి మధుర సోషలిస్టుపార్టీ శాఖవారు వ్రాసిన లేఖ గురించి ప్రస్తావించుచు ప్రజాతంత్ర సమాజ వాదమునందు విశ్వాసమున్నవారిని పార్టీలో చేర్చుకొనుచున్నామనిరి. కొందరు నాయకులకు పార్టీవిధానము సిద్ధాంతములలో పరిపూర్ణవిశ్వాసము లేనందున తమిళనాడులో పార్టీ ముంగుకురాలేదనిరి.

కార్యదర్శి సమర్పించిన వార్షికని వేదకను అంగీకరించినతరువాత భారతరాజ్యాంగముగురించిన తీర్మానమును చర్చించిరి.

ఈ తీర్మానమునకు పలువురుసభ్యులు సవరణలు ప్రతిపాదించిరి. రాజ్యాంగమును వున్నపాళముగ తిరస్కరించవలెననే సవరణ నొకదానిని సక్రమముగ లేదని అధ్యక్షులు నిరాకరించిరి.

శ్రీముకుందబెహారీలాల్ తీర్మానమును ప్రతిపాదించుచూ రాజ్యాంగము రాజ్యపాలనాసూత్రములను స్పష్టముచేయలే దనిరి. మరొకరాజ్యాంగపరిషత్ ప్రమేయంలేకుండా ఈరాజ్యాంగముసే సమాజవాద రాజ్యాంగముగ మార్పు చేయవచ్చునిరి.

శ్రీచెన్నప్ప తీర్మానమును బలపరచిరి. తీర్మాణమునకు వచ్చిన సవరణలు ప్రతిపాదించిన మీదట చర్చ జరిగింది.

శ్రీ ముకుంద బెహారీలాల్ చర్చకు జవాబిస్తూ రాజ్యాంగములో తెల్పిన ప్రాతిపదిక సూత్రములకు పార్టీ అంగీకరించిందని తెలిపిరి. రాజ్యాంగములో రాష్ట్రములకు స్వేచ్ఛ లేదు, ప్రతి విషయమునకు కేంద్రముపై ఆధారపడవలసి యున్నది. ఆస్తి హక్కులకు సంబంధించిన షరతులు కేవలం పెట్టుబడిదారి వర్గమునకు అనుకూలముగ యున్నవనిరి.

పార్లమెంటరీ సవరణల ద్వారాగాని రాజ్యాంగ పరిషత్ ద్వారాగాని సక్రమమైన ప్రజాస్వామిక స్థాపనకు దగిన రాజ్యాంగ రచనకు పార్టి కృషి చేయగలను. ఆ నీ సవరణతిప్ప మిగిలినవి ఉపసంహరించుటో నిరాకరించుట జరిగెను. అంతట తీర్మానము సవరించిన రీతిని ఆమోదింపబడెను.

వ్యవసాయ సంస్కరణలు

శ్రీరామానంద్ మిశ్రా ఈక్రింది తీర్మానమును ప్రతిపాదించిరి.

"భారత సమస్య లన్నింటి రైతుల సమస్యయే. స్వతంత్రమువల్ల దేశములోని కన్నరలక్షల గ్రామములకు ఏమీ వెలుగు రాలేదు. వాళ్లకు ఇంకా దిక్కాత్రముగ నైనా ఆశ కనబడక దారిద్ర్యముతో మునిగి తేలుతున్నారు. వారి పరిస్థితి ప్రజాతంత్ర సమాజ వాదమునకు ఒక సవాలుగా పరిణమించింది. అధికారములో వున్న పార్టీ 2½ సంవత్సర పరిపాలన గ్రామస్థులకు మోసమైంది. కాంగ్రెసు మంత్రులు వాగ్దానాలు, రక్షణ చట్టాలు వుంటూనే లక్షలకొలది రైతులుభూములనుండి తొలగించబడిరి. ప్రభుత్వాధికారము భూస్వాముల హక్కుల సంరక్షణకు వినియోగమైంది

పార్టీ సభ్యులందరు దృష్టిని గ్రామముల వైపుకి మరల్చ వలెనని హెచ్చరించడమైనది. పట్టణసమస్యల కోప్రాధాన్య మిచ్చే పంథాను సోషలిస్టు పార్టీ మార్చుకో వలసి యున్నది. రోజుకు ఒక గంట ప్రజాసేవకు ఇవ్వాలనే నిబాదములక్రింద నీటి పారుదల పనులు గ్రామరస్తాలు, ఆరోగ్య కేంద్రములు మొదలగు వాని నిర్మాణమునకు జనాన్ని పోగుచేయ వలెను! ప్రభుత్వమును దలవకుండా ప్రజలే చొరవచేసుకొని ముందుకు రావలెను. సాధ్యమైనంత వరకు దోపిడి విధానముపై పోరాటమును విస్తృతి మొనర్చవలెను. ముందంజ వేసి ప్రజలు పునర్నిర్మాణమునకు పూనుకుంటేనే తప్ప అణగారి పోతున్న ప్రజలకు మోక్షము కనబడదు.

ఇంత పెద్ద ఉద్యమము నిర్వహించుటకు సంస్థ అవసరం. ప్రజలతో సరిసమానముగ సంస్థముందంజ వేయగలదా? గ్రామీణ ప్రజల నుండి నాయకులను తయారుచేసి, కిసాన్ పంచాయితీలను ఏర్పాటుచేసి ఈ సమస్యను పరిష్కరించవలసి యున్నది.

రదన, సంఘర్షణ, సంఘటన తరువాతు కార్యక్రమములకు యావచ్ఛక్తిని వినియోగించుట అవసరము. పార్టీసభ్యులందరు రాబోవు సంవత్సరములో ఈ కార్యక్రమ నిర్వహణకు కృషి చేసి పార్టీని ఒక మహాసాంఘిక శక్తిగమార్చెదరని ఆశించు చున్నాము."

శ్రీ యస్. యన్. జోషీతీర్మానమును బలపరచిరి.

శ్రీమిశ్రాతీర్మానమును ప్రతిపాదించుచు భారతదేశములో రైతులసహాయము లేనిదే సమాజవాదస్థాపన సిలకాదు. ప్రజాతంత్ర సమాజవాద జయాపజయము గ్రామీణుల సౌభాగ్యముమీద ఆధారపడియున్నదనిరి. కొంతచర్చ జరిగినతరువాత తీర్మానమును సభవారు అంగీకరించిరి.

దేశంలోని విదేశాలు

దేశములోని పరదేశప్రాంతాలుగురించిన తీర్మానము ఎక్కువ చర్చలేకుండా అంగీకరించబడింది.

తీర్మానములో ప్రజాస్వామ్యము కొరకు, దేశములో చేరిపోవుటకు పోర్చుగీసు, ఫ్రెంచి ఇండియా ప్రజలు సాగించుచున్న పోరాటమును సమర్థించుచూ అష్ట కష్టములకు గురి అవుతున్న స్వాతంత్ర్య వీరులకు సమావేశము వారు జోహార్లు అర్పించుచున్నారు.

ఈ చిన్న భూభాగములకు అంటిపెట్టుకొని వుంటూ వున్నందువలన కలిగే ప్రమాదము, కొంతికి కలిగే నిరంతర ప్రవాదము గూర్చి ఫ్రాన్సు, పోర్చుగల్ దేశ ప్రజలకు నచ్చచెప్ప వలసిందని యూరక్, ముఖ్యముగ పైదేశములలోని సమాజ కక్షులకు విజ్ఞప్తి చేయుచున్నారు.

దేశములోని ఈ విదేశ రాజ్యప్రాంతముల నిర్మూలనకు తీవ్రచర్యలు తీసుకొని ఇండియాయొక్క రాజకీయము, ఎల్లల స్వాతంత్ర్యమును పునరుద్ధరించ వలెనని ఈ సమావేశము వారు ఇండియా ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేయుచున్నారు."

శ్రీ పీటర్ అల్వారెస్ తీర్మానమును ప్రతిపాదించుచూ స్వతంత్రము పొందిన తరువాత దేశములో అక్కడక్కడ పరదేశపాలనా ప్రాంతములు వుండుట సిగ్గుచేటనిరి. ఫ్రెంచి, పోర్చుగీసు ప్రాంత ప్రజలు నిత్యభీతితో బ్రతుకుతూ వున్నారనిరి.

పోర్చుగీసు ఇండియాలో కనీ వినీ ఎరుగని అత్యాచారములు జరుగుచున్నవి. జాతీయ నాయకు లెందరో నిర్బంధములో వున్నారు. పత్రికా స్వాతంత్ర్యము మృగ్యము. అకౌంటు వారి యాజమాన్యమున గోవాలో శక్తివంతమైన రేడియా కేంద్రమును నిర్మించిరి. దానికి వార్తాసంగ్రహములను పాకిస్తాన్ సభయిచేయుచున్నది. ఈ విషయమును ఇండియా ప్రభుత్వం చూస్తూ ఊరుకో తగిందికాదు.

ప్రస్తుత పరిస్థితులలో ఈ ప్రాంతములలో సక్రమముగ, న్యాయంగా ప్రజాభిమతము తెలుసుకొనుటకు వీలులేదు. కనుక ఇండియా ప్రభుత్వము ఈ ప్రాంతములను మాతృదేశములో చేరుటకు మార్గములు అన్వేషించవలసి యున్నదని శ్రీ అల్వారెస్ చెప్పిరి.

శ్రీ యన్. జి. గోర్ తీర్మానమును బలపరచిరి. తీర్మానము ఏకగ్రీవముగ అంగీకరించ బడెను.

వర్గ ప్రాంతాల బిల్లు

తరువాతి సమావేశము వారు దక్షిణాఫ్రికాలోని వర్గ ప్రాంతాల బిల్లును విమర్శించు తీర్మానమును ఆమోదించిరి.

శ్రీ సురేష్ వైద్య ప్రతిపాదించిన తీర్మానములో "నాగరిక ప్రజాస్వామ్య సూత్రములకు విరుద్ధమైన జాతివిచక్షణా విధానము అవలంబించుచున్న దక్షిణాఫ్రికాను హెచ్చరించుచూ అవసరమైన దక్షిణాఫ్రికాను ఐక్యరాజ్యసమితినుండి బహిష్కరించి ఈవిధానమును విరమింపజేయవలెనని ప్రపంచ ప్రజాస్వామిక రాజ్యములకు విజ్ఞప్తి చేసిరి" శ్రీ హారిస్ బలపరచగా సభవారు ఆమోదించిరి.

తర్వాత శ్రీ సురేష్ దేశాయ్ ఆగ్నేయ ఆసియాలో వలసరాజ్య తత్వము గురించిన తీర్మానమును ప్రతిపాదించెను.

శ్రీ సుశీలరంజన్ సేన్ అమెలేఖ్ ముఖర్జీ, రఘునాథరాయ్, నాయర్ సవరణలు ప్రతిపాదించిరి. శ్రీమతి పెరీరా ఆగ్నేయాసియాలోని ప్రభుత్వములు ప్రజలు ఏకమవ్వాలనే మాటలను అంగీకరించ జాలమనిరి. ప్రభుత్వముల నేమాటను తీసి వేసి ప్రజాస్వామిక శక్తులని చేర్చగోరిరి.

సవరణలు ఉపసంహరించుకొనుటో ఓడిపోవుటో జరిగిన తర్వాత తీర్మానము అంగీకరించబడెను.

తరువాత సభవారు ఉత్తర ఆఫ్రికా దేశములలోని స్వాతంత్ర్య పోరాటములను సమర్థించుచూ అక్కడ బాధపడుతున్న ప్రజలకు సానుభూతి తెలుపుచు శ్రీ హారిస్ ప్రతిపాదించిన తీర్మానమును అంగీకరించిరి. తీర్మానమును శ్రీ సురేష్ దేశాయి బలపరచిరి. సమావేశము నాటికి ముగిసెను.

కార్యవర్గ సభ్యులకు విందు

సోషలిస్టుపార్టీ కార్యవర్గ సభ్యుల గౌరవార్థం శ్రీ మనియం నటేశన్ రాత్రి విందు చేసిరి. విందుకు బాదాపు సభ్యులందరు వచ్చిరి.

ఈ సందర్భములో జాతీయోద్యమముతో ప్రసక్తి గలవారెవరైనా శ్రీ జి. నటేశన్ పేరలను మరువలేరని శ్రీ అశోక మెహతా అనిరి.

శ్రీ జయప్రకాశ్ సమాజవాద స్థాపనకు శ్రీ మనియం నటేశన్ లాంటి మిత్రులసహకారము అవసరము మన్నామనిరి.

గాజులలంకలో పోలీసు కాల్పుల కేసు

ముద్దాయిలందరు నిర్దోషులని తీర్పు

బందరు, జులై 7: దివి తాలూకా గాజులలంకలో 1948 సం॥ ఏప్రియల్‌లో రెల్లుగడ్డి విషయములో రైతులకును చల్లపల్లి ఎస్టేటు నౌకర్లకు జరిగిన తగాదాల సందర్భమున బందరు సబ్‌డివిజనల్ మేజస్ట్రేటుకోర్టువారు తగాదాకు కారణమైన భూములలోనికి ఉభయపార్టీలు వెళ్ళరాదని క్రిమినల్ ప్రొసీజరుకోడ్ 145 సెక్షన్‌క్రింద ఉత్తర్వులు జారీచేసి, ఈ తగాదా భూములలోని రెల్లును ఎవరు తీసుకొనిపోకుండచూచుటకు రిజర్వు పోలీసుదళాన్ని కాపలా వుంచియున్నారు. ఆ నెల 10-వ తేదీరాత్రి జమీందారుగారి నిఘామాను కంటంనేని సుబ్బారావు, జి. రామశాస్త్రిల్లువచ్చి కాపలావున్న పోలీసువారితో తగాదా భూములలోని రెల్లుగడ్డిని కొంతమంది దొంగతనముగా తోలుకొనిపోవుచున్నారని రిపోర్టుచేయగా, పోలీసుదళపు నాయకుడు (P. W. 1.) తన పార్టీతో పైచెప్పిన యిద్దరితోపాటు తగాదా స్థలమునకు వెళ్లి నాల్గుబండ్లమీద రెల్లుగడ్డి కట్టియుండటం యింకా రెండింటి మీద గడ్డివేస్తుండటం చూశాడు. వీరినిచూసి బండ్లవారు తప్పి మిగతా 30 లేక 40 మంది పారిపోయారు. బండ్లను, బండ్లవారిని పోలీసువారు చల్లపల్లి తీసుకొని వెళ్లుచుండగా, గాజులలంకనుండి 200 లేక 300 మంది వచ్చి పోలీసువారిపై బడి కొంతమంది కుర్తుకలు పీకికి పోశారని, కొంతమంది తలకాయలు బద్దలుకొట్టారని, "ఒక పోలీసువానిని తీసుకొనివెళ్లారని, అంతట పోలీసువారు తుపాకులు బారు చేయగా 4 గురు చనిపోయారని ఈ పత్రిక ద్వారా లోగడనే పాఠకులకు విశదమైయున్నది.

ఈ సందర్భమునను ప్రభుత్వము వారు అఫీషియల్ కమిటీని విచారణచేయుటకు నియమించగా, కమిటీ మెంబర్లు (యం. యల్. ఏ, వి. సీతామహాలక్ష్మయ్య, టి. కె. టి. యస్. తాతాచారిగారు, అప్పటి అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు శ్రీ ధనసింగుగారలు విచారించి, యం. యల్. ఏలు తమ రిపోర్టులో పోలీసువారు కాల్పులు కాల్చ అగత్యములేదనియూ, ధనసింగుగారు దీనికి వ్యతిరేకముగా రిపోర్టు నివేదించిరి.

ఈ కేసులు ప్రథమములో అప్పటి అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు వారజాపి నరసింహంగారు విచారించి సి. ఆర్. పి. సి 209 (1) సెక్షన్‌క్రింద 46 ముద్దాయిలను కేసునుండి తొలగించిరి. తర్వాత జరిగిన విచారణవల్ల మిగతా 18 ముద్దాయిలపైన బి. పి. సి. 307 సెక్షన్‌క్రింద ఛార్జిని తీసివేసి ఈ కేసును కాలెండరు కేసుగా విచారణచేసిరి.

ముద్దాయిలు నేరము చేయలేదని వాదించిరి. ప్రాసిక్యూషన్ తరపున 34 గురు, ముద్దాయిల తరపున 10 మంది సాక్షులు విచారించబడిరి.

తీర్పుచెప్పిన అడిషినల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు పి. భాష్యకార్లుగారు తీర్పులో ఈ దిగువ విధమున రిమార్కుచేసిరి. ముద్దాయిలను గుర్తించుటకు ఏర్పడిన పారేడులో 26 ముద్దాయిలను 27 అన్యులతో చేర్చడంవల్ల న్యాయంగా గుర్తించడం జరుగలేదు. ఒక్కొక్క ముద్దాయితో ముగ్గురు అన్యులను చేర్చి పారేడు చేయించాల్సియుంటే అటుల జరుగలేదు. అందువల్ల పారేడు సక్రమమైనదిగాదు.

"ప్రాసిక్యూషన్ తరపునవచ్చిన 1 మొదలు 8 వరకు, 14, 20, 21, 22, 23, 24, 25 పోలీసు సాక్షుల సాక్ష్యము, పోలీసువారు కాల్పులు కాల్చుటను బలపర్చునట్టిదియు ఆ సాక్ష్యము ఒకదానితో నొకటి సంబంధములేనిదిగా యుండుటయేగాక, కేసులో ఈ సాక్షులకు ఇంటరెస్టు వున్నటులున్నది. ప్రథమ రిపోర్టులో కేసుకు సంబంధించిన విశేషములు లేకపోవడమేగాక అగమ్యగోచరముగా యున్నది. ఎంతమందికి తుపాకికుండ్లవల్ల గాయములు పడినవి, ఈ కాల్పులవల్ల ఎంతమంది చచ్చినది ప్రాసిక్యూషన్ సాక్షులు కోర్టులో చెప్పలేకపోయిరి. ప్రథమ రిపోర్టులో 5 గురు చచ్చినటులయున్నది. చార్జిషీటులో తుపాకికాల్పులవల్ల 4 గురు మరణించిరని చెప్పబడెను. కాని శవపరీక్ష రిపోర్టు రెండు శవములకే దాఖలు చేయబడెను. మిగతా శవాల సంగతి ఏమైనది తెలియదు.

ఈ పైకారణాలవల్ల ముద్దాయిలపై తెచ్చిన నేరములకు వారిని శిక్షించుట సరియైనదిగాదు. అందువలన ముద్దాయిలందరు నిర్దోషులుగానెంచి, సి. గ. పి. సి. 258 (1) సెక్షన్‌క్రింద వారి నందరిని విడుదల చేస్తున్నాను." (స్వ. వి.)

బియ్యం వర్తకుల అక్రమపనులు

నర్సారావుపేట, జులై 7: ఈ తాలూకా సప్లయి ఆఫీసరుగారు స్థానిక వర్తకులు ఇద్దరి వద్ద 18 బస్తాల బియ్యం పట్టుకొన్నారని తెలిసింది. చిలకలూరుపేట పురుషోత్తమపట్నాలకు చెందిన కొందరు బియ్యపు కేసును పాపులవారు వాటిని తమకు అమ్మినట్లు వాఙ్మూలము లిచ్చినట్లుకూడా తెలిసింది. కేసు విచారణ జరుగుతున్నది.

'ఆంధ్రపత్రిక' చిలకలూరిపేట విలేఖరి ఇల్లా వ్రాశారు. ఈ గ్రామంలో రేషన్ షాపులవారు కొందరు బియ్యం లేవడానికి నర్సారావుపేట వెళ్ళి, అక్కడే వేరొకరికి ఎక్కువలాభానికి అమ్మివేసినట్లు తెలిసింది. నర్సారావుపేట తాలూకా సప్లయి ఆఫీసరు ఈ సంగతి తెలిసి, ఇక్కడికివచ్చి తనిఖీ చేశారు. దరిమిలానువారు నర్సారావుపేటలో ఈ బియ్యంకొన్న వర్తకునివద్ద కొన్ని బస్తాలబియ్యం పట్టుకొన్నారని తెలిసింది.

అద్భుతమైన ఈ

PEPS

రాచుకొన్న గొంతును శమపరచి, దగ్గులు జలుబులు ఇన్‌ఫ్లూయంజాలను పారద్రోలును.



మీరు పెప్పు ఎప్పరించినప్పుడు. ఔషధ గుణము గల వాటిలవిరి మీ రొమ్ములోనికి ఊపిరితిత్తులలోనికి పోవును. అద్భుతమైన యీ పెప్పు మందు అపాయకరమైన క్రిములను వెంటనే సంహరించి గొంతు రాచుకొనుట, మంట, ఎడతెగని దగ్గును పారద్రోలును. పెప్పు శ్వాసనాళముల నిర్మాణమున కంతటికీ బలము కలిగించును. తీసుకొనుటకు తేలికగా సులభముగా నుండును.

PEPS

విషనివారకమైన గొంతు, రొమ్ము బిళ్లలు.

దగ్గులకు, జలుబులకు, శైత్యములకు, రాచుకొన్న గొంతుకు, ఇన్‌ఫ్లూయంజా, రొమ్మువడిశము యిరతరొమ్ము ఊపిరి తిత్తుల వ్యాధు లన్నిటికి అద్భుతమైన చికిత్స.

ఏజంట్లు: దాదా అండ్ కో
సైదుప్పనాయక్ వీధి, మదరాసు

పట్టణవాసపు పిల్లలు

ప్రతి పట్టణంలోను ఆహారంలో విటమినులలోలోటువలన ఎప్పుడూ హాని జరుగుతునే యుంటుంది. మీ బిడ్డ సమృద్ధిగా దుడుచుచున్నప్పటికీ, ఈ రోజుల్లో మామూలుగా దొరికే ఆహార పదార్థాలలో, ఏ విటమినులో లేకపోతే ఆరోగ్యకరమైన పెరుగుదల యసంభవమో, అవికావలసినంతగా లభ్యం కావడంలేదు.

మీ బిడ్డకు పిప్పివండ్లు అవుతున్నాయేమో-తరచుగా జలుబుచేస్తున్నదేమో-లేదా, సరిగా బరువు, ఎత్తు పెరగక, కుందాయున్నాడేమో చూడండి. వీటిలో ఏలక్షణమున్నా, అతనికరీరంలో విటమినులకొరత ఏర్పడివదన్నమాట.

ఎమ్. జి. పి. షార్క్ లివర్ ఆయిల్‌తో, పెద్దవారికి కావలసిన 'ఏ' 'డి' విటమినులను పొందుటకు రోజుకు అర్ధదామాత్రమే ఖర్చుఅవుతుంది. అనగా, కాడ్‌లివర్ ఆయిల్ వలన అదేప్రయోజనం పొందటానికి అయే ఖర్చులో సగం. పిల్లలకుఖర్చు యింకా తక్కువే



మద్రాసు గవర్నమెంట్ బ్రాండ్

షార్క్ లివర్ ఆయిల్

ఖరీదు: రోజుకు అర్ధణా మాత్రమే.

విటమిన్ 'ఏ': శారీరక పునర్నిర్మాణమును, పెరుగుదలను పెంపొందించును. జబుజబు, అతిరమ్ము, పొంగు, గాలిబిళ్లలు మొదలయినవి, కళ్ళవాట్లు, ఎదుకుల వలన సంభవించే అంటురోగములనుంచి కాపాడును.

విటమిన్ 'డి': దొడ్డి కాళ్ల రోగము నుంచి కాపాడును. గట్టి ఎముకలు, దృఢమైన వంటి వడుపు పెంపుదలకు ముఖ్యావశ్యకము.

గ్రామ్యు పదార్థములు: విటమినులను పూర్తిగా జీర్ణమచేయుటతోపాటు, అధిక శక్తినిచ్చే ఆహారంగల పేదవారగు మనకు ఇందులో కావలసినంత మాత్రమే యున్నది.

ఎడామిన్

కాడ్ లివర్ ఆయిల్ గాని, లేక అందులోనగంబర్సు అయ్యే షార్క్ లివర్ ఆయిల్‌గాని ఎవరి జీర్ణశక్తులకైనా సరిపడకపోతే, నీళ్లు కలవని ఎడామిన్ దక్కుగా ఆలోచనను తీసుకుంటుంది. రోజూ కొద్ది చుక్కలతో 'ఏ' 'డి' విటమినులను పూర్తిగా పొందవచ్చును.

గవర్నమెంట్ ఆయిల్ ఫాక్టరీ, కూనికడ్.
పారిశ్రామిక, వాణిజ్య శాఖ
మద్రాసు ప్రభుత్వ జ్యోతిషము
దక్షిణ భారతదేశమునకు డిస్ట్రిబ్యూటర్లు:
పారీ అండ్ కంపెనీ లిమిటెడ్ - మద్రాసు.

SISTA'S-G.O. 2-Telugu

Tushar

విటమినులు కలిగిన

వనస్పతి

- మంచి రుచిగలది
- ఎక్కువగా పుష్టి నిచ్చును
- చాల మందికి తృప్తి నిచ్చును

ASP

చీఫ్ డిస్ట్రిబ్యూటర్లు:

తమిళనాడు, ఆంధ్రదేశము, మద్రాసు: మెసర్సు టి. కన్న అండ్ కో, ఖలీలి మాన్షన్సు, 35, మౌండ్‌రోడ్డు, మదరాసు.
మైసూరు స్టేటు: మెసర్సు నెట్టిపల్లవ నారాయణస్వామి అండ్ క

"కార్మిక సమస్యలకంటే పెట్టుబడి, ముడిపదార్థుల సమస్యలే ఆందోళనకరంగావున్నవి"

కార్మికమంత్రి కాగానే తన పూర్వాభిప్రాయాలు మారాయని వి. బి. రాజుగారి అభిభాషణ

సికింద్రాబాదు, జులై 10. "మన నూత్న రాజ్యాంగములో ప్రతివాడు ఓటు చేయవచ్చును. ఇది రాజకీయంగా చాల ప్రధానమైన హక్కు. కాని అంతమాత్రాన, ప్రతివాడు ముఠారాజకీయాల్లోగాని, పార్టీరాజకీయాల్లోగాని, రాజకీయ వివాదాల్లోగాని, ప్రవేశించవచ్చునని అర్థంకాదు." అని హైద్రాబాదు కార్మికమంత్రి వి. బి. రాజుగారు నేడు కార్మికాధికారుల మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

"మీరు ఆత్మపరీక్షచేసుకోవాలి. మీ రాజకీయదృక్పథాలు మీవద్దనే ఉంచుకోండి. ఇట్టి మీ ఆత్మనిగ్రహంవలన దేశానికి మహత్తరమైన సేవచేసినవా రవుతారు.

కొన్ని దశాబ్దాల కిందట మన కార్మికోద్యమం ఏవిధంగా సంఘటింపబడిందో, ఇప్పటికీ అలాగే వున్నది. ఇండియాలో గత 80 ఏళ్ళ కార్మికోద్యమ చరిత్రను పరిశీస్తే, కార్మికులు సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తిగా ఉపయోగించుకో బడినారనీ, కార్మికోద్యమమంతా రాజకీయ స్థాయిలోనే నడిచిందనీ తెలుస్తుంది. పరిస్థితులు మారిన ఈ సమయంలో ఉద్యమంయొక్క ఆశయాలు కూడా మారాలి, ఇక్కడే మీ ప్రధాన బాధ్యత వున్నది.

నేటి ఆర్థిక వ్యవస్థలో కార్మికులు బలవత్తర వర్గంగా ఉన్నారు. పారిశ్రామిక రంగంలో వీరికి శక్తి పెట్టుబడి, ముడిపదార్థులకు గల శక్తితో సమానమైనది. నేను అధికారంలోకివచ్చినతర్వాత నేను కార్మిక నాయకుడుగా ఉన్నప్పటి అభిప్రాయాలు కొన్ని మారిపోయినవి. జీతాలు, కరువుభత్యాలు, ఉద్యోగ నియమాలు, సౌకర్యాలు—ఈ సమస్యలు అప్పటికి యిప్పటికీ ఉండనే ఉన్నాయి. కాని వీటన్నిటి కంటే ముఖ్యమైన సమస్య మరొకటి వచ్చింది. ఈ రోజున కార్మికులసమస్యలకంటే పెట్టుబడి, ముడిపదార్థుల సమస్యలు మరీ ఆందోళనకరంగా ఉన్నాయి. ఇదిగాక కొనుగోలుదారు సమస్య మరోటివున్నది." అని మంత్రిగారన్నారు.

కార్మిక శాఖాధికారులకు ఆయన ఇంకా ఇలా చెప్పారు.

"మీకు పారిశ్రామిక సమస్యలు బాగా సన్నిహితంగా తెలుస్తాయి. వాటిని మీరు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలుపుతూ ఉండాలి. మీరుపట్టిపోస్టు బంట్రోతులాగా వచ్చి "సమ్మె ప్రారంభమైంది" అని ప్రభుత్వానికి చెబితే చాలదు. సమ్మెప్రారంభమయ్యేటట్టున్నదా, అయితే కారణాలేమిటి?" అని ఇలాంటి విషయాలు మీరు మాకు తెలియజేయాలి. ముందుగానే మీరు చెబితే ప్రభుత్వం సమ్మె నివారణ చర్యలు తీసుకొనవీలవుతుంది.

ఈ రోజుకి కొందరు పారిశ్రామికులు పరిశ్రమలను మూసివెయ్యటం, లేక ప్రారంభించటం తమ స్వంత వ్యవహారంగా భావిస్తున్నారు. కార్మికులు పనిచేసే ఏ సంస్థ అయినా నష్టపడితే దెబ్బతినేది కార్మికులని మరువ కూడదు కనుక అది ప్రభుత్వ సమస్యే. ఇటువంటి సందర్భాలలో మీరు మేలుకువగా ఉండి ప్రభుత్వానికి ముందుగా తెలుప వలసివుంటుంది.

ఈ పని మీరు నమ్మకంగా, సమర్థతతో చెయ్య గలరని భావిస్తున్నాను."

హైదరాబాదు ప్రభుత్వ ఉద్యోగులు

నిబంధనలు జారీచేస్తూ ప్రభుత్వ ప్రకటన

సికింద్రాబాదు, జులై 10. హైదరాబాదు సంస్థానంలో ఏప్రభుత్వోద్యోగి కూడా, ప్రభుత్వ అనుమతిని పొందకుండా బహుమతులు ప్రశంసలు, స్వాగతోపన్యాసాలు స్వీకరించరాదని, చందాలు పోగుచేయరాదని, ధనం ఇవ్వటంగాని, పుచ్చుకొనటంగాని, తన అధికార పరిమితి స్థలంలో ఇళ్లుగాని ఆస్తిని గాని కొనటం, అమ్మటంగాని చేయరాదని హైదరాబాదు ప్రభుత్వం నిషేధించింది.

ప్రభుత్వోద్యోగిగాని, ఉద్యోగానికి దరఖాస్తు పెట్టిన అభ్యర్థిగాని తనకు, తన భార్యకు, తన కుటుంబంలో తన ఆశ్రితులుగా ఉన్నవారికి గల స్థిరాస్తిని ప్రభుత్వానికి తెలియజెయ్యాలి. తన అధికారానికి సంబంధించిన వ్యవహారాల్లో తనకు లాభకరంగా ఉండేటట్లుగా ఎట్టి పెట్టుబడులు పెట్టరాదు. షేర్ల స్పెక్యులేషన్ గాని, బ్యాంకి, కంపెనీ మొదలైన వాటిని నిర్వహించటం, స్థాపించటం గాని చెయ్యరాదు. పబ్లిక్ దర్యాప్తు సంఘములలో సాక్ష్యం ఇవ్వటం, రాజకీయ సభల్లో పాల్గొనటం, మతం మార్పు ఉద్యమాల్లోను, మతేతర సభల్లోను పాల్గొనటం చెయ్యరాదు.

హైదరాబాదుకు ఇండియా నాణెములముద్ర

సికింద్రాబాదు, జులై 10: హైదరాబాదు సంస్థానానికి ఇండియా నాణెములనే ముద్రించవలసినదని భారతప్రభుత్వం హైద్రాబాద్ మింటు శాఖకు సూచించింది. బొంబాయిమింటు మాస్టరుమేజర్ డి. వి. దిసేతమధ్య ఇక్కడకువచ్చి మింటు కార్యాలయంఎల్లా పనిచేస్తున్నదో పరీక్షించివెళ్లారు.

హైద్రాబాదు జిల్లాలో లక్షిరూ. తక్కావీబుణం

సికింద్రాబాదు, జులై 10. హైద్రరాబాదు జిల్లాలో తక్కావీబుణాలు ఇవ్వటానికి సంస్థానప్రభుత్వం లక్షిరూ. లుమంజూరుచేసింది.

వ్యవసాయదారునికి సంవత్సరానికి నూటికి 6¼ వడ్డీచొప్పున వెయ్యి రూ. లకుమించని తక్కావీబుణాన్ని ఇస్తారు. ఈబుణం మూడు సమానవాయిదాలలోమూడేళ్లలో తీర్చాలి. ఈడబ్బు వ్యవసాయదారుని పట్టాభూములు హామీగాయివ్వబడి, ఎద్దులు, విత్తులు, ఎరువులు, బావుల మరమ్మతు మొదలగువాటికి ఉపయోగింపబడుతుంది.

గార్డుపెట్టెనుంచి ద్రవ్యాపహరణ యత్నం

పోలీసులతో కొట్లాటలో ఒకని మరణం

కలకత్తా, జులై 10: కలకత్తాకు 9 మైళ్ల దూరంలో ఉత్తరపరా స్టేషన్ సమీపాన, గార్డుపెట్టెనుండి డబ్బు దోచివేయాలని, కొంతమంది దుండగులు ప్రయత్నించారు. రైల్వేపోలీసులు యీ ప్రయత్నాన్ని నిరోధించారు. ఉభయులకు జరిగిన కొట్లాటలో ఒక దుండగీడు మరణించాడు.

వృత్తివిద్య పరీక్షా ఫలితాలు

మదరాసు, జులై 10: ఏప్రిలులో జరిగిన టైపురైటింగు పరీక్షలందు యీ దిగువ నెంబరుల వారుగూడ ఉత్తీర్ణులయిరి.

ఇంగ్లీషుటైపు (లోవరుగ్రేడు)

3076 3482 3637 3841 4114 4358 4933 6230 6278 6378 6511 7250 8201 8352 8413 8578 8584 8594 8659 8804 8834 11211 11217.

హాయ్యరుగ్రేడు

263 265 363 378 476 516 585.

బుక్కుకీపింగు - లోవరు

1వ తరగతి: 1870 3705 4578 4649 6904 7836 8081 8980 9434 10091 10288 10785 10947 11168 11301.

2వ తరగతి: 58 306 57 989 1021 75 98 563 64 800 71 2117 356 615 16 709 78 79 83 84 848 918 19 20 81 3061 448 50 52 58 510 13 614 15 16 701 3 4 6 7 9 4023 25 26 28 29 30 31 32 80 81 84 87 120 21 26 299 301 2 3 4 7 8 9 12 15 431 515 17 19 21 69 75 76 77 79 80 651 54 745 46 62 84 850 tu 54 56 903 4 991 92 5070 74 75 76 78 198 99 201 2 4 5 7 8 9 10 99 384 410 34 48 51 52 53 55 690 700 1 45 6011 167 68 79 81 282 326 33 34 35 93 96 97 98 400 1 2 50 541 43 607 9 899 900 1 2 5 9 13 28 7063 357 472 96 551 718 20 829 31 32 34 37 38 8084 86 89 116 208 51 52 54 55 56 57 58 60 433 77 78 79 80 545 623 24 25 27 28 30 78 81 96 702 97 98 800 1 2 3 4 982 85 86 87 92 9048 92 161 279 313 66 69 70 71 433 35 39 40 46 48 56 90 92 521 22 26 29 52 53 57 58 60 61 63 66 617 64 66 69 764 864 67 906 7 8 9 11 12 33 42 9943 10004 72 73 74 9293 94 95 96 163 64 65 66 294 324 25 26 450 620 61 65 69 70 72 74 75 77 78 79 81 782 83 87 89 92 97 98 99 801 2 8 9 10 11 15 16 900 1 2 3 24 27 1162 66 298 302 3 4 25 57 58 59 67 69 415.

బుక్కుకీపింగు (హాయ్యరు)

2వ తరగతి:- 309 61 873 74 971 2123 542 986 89 92 95 98 3001 126 462 63 64 66 715 16 17 18 4129 30 31 32 33 34 35 36 323 24 26 31 581 657 58 765 67 858 60 5211 12 16 885 424 56 61 64 65 66 67 68 73 74 79 87 705 77B 6327 37 7451 601 3 4 5 7 14 8022 118 19 21 265 547 48 957 58 94 98 99 9001 458 59 62 63 67 69 71A 524 34 35 949 51 10075 97 108 300 2 3 62 682 83 933 37 79 1432.

కామర్సు (లోవరు)

2-వ తరగతి:-2125 979 81 3124 457 509 10 13 4308 09 31 32 859 5302 455 56 90 91 92A 6333 39 96 98 405 928 39 7837 931 8117 272 432 673 9622 764 88 906 08 10038 621 72 85 86 785 87 89 94 98 99 802 05 10 11 15 17 20 22 24 928 79.

(హాయ్యర్ గ్రేడు)

2-వ తరగతి:-488 1301 2124 295 994 95 96 99 3126 465 69 4245 47 48 584 85 772 860 61 905 5493 6340 944 7455 57 58 61 512 13 8023 122 548 9469 70 787 89 10075 1432.

బ్యాంకింగు (లోవరు)

2-వ తరగతి:-450 989 98 1075 77 2296 3122 456 510 711 21 22 4308 09 13 15 16 31 32 524 764 71 904 5433 55 56 92A 95A 708 6169 71 328 33 34 35 39 41 96 98 405 06 53 607 08 09 899 900 01 02 03 04 06 07 08 09 11 13 15 26 27 28 30 31 32 39 42 7051 63 774 8120 205 06 07 08 477 78 83 84 85 513 687 88 89 9764 941 53 54 10038 74 304 674 36 809 10 11 12 13 15 16 24 25 936.

1301 1479 877 78 2479 994 96 98 99 3126 469 513 4244 45 48 526 769 72 73 860 5302 485 97 5706 6944 7454 56 58 61 514 8023 122 271 72 73 75 76 9458 69 73 10009 76 301 925 1432.

కమర్షలు జాగ్రఫీ (లోవరు)

2 వ తరగతి: 3510 12 5433 6182 340 96 939 43 8277 9788 10825.

(హాయ్యరుగ్రేడు)

2 వ తరగతి: 533 51 995 1301 877 2124 479 992 94 96 98 99 3126 471 4139 244 45 48 860 5487 88 97 6326 27 944 7454 56 57 58 61 515 777 842 8121 22 232 76 548 9458 69 70 71 A 72 73 787 10301 05 42.

షార్టుహాండు

1 వ తరగతి: 3726 46 48 943 4033 197 346 529 659 702 04 811 15 69 5003 74 75 81 84 102 221 6014 18 313 410 94 579 715 21 23 806 16 7361 562 619 22 42 849 8051 236 40 10306 871 1313.

2 వ తరగతి:-56 59 206 8 314 69 482 85 925 1071 79 80 480 528 816 972 2034 92 109 180 81 82 84 87 585 713 81 82 924 25 26 27 3064 127 28 457 58 73 76 77 79 80 82 517 45 46 48 50 606 27 30 712 23 24 28 30 31 32 35 38 44 45 47 49 51 884 92 933 40 42 44 49 51 4036 37 38 41 42 144 46 47 48 49 50 96 255 334 35 39 47 48 49 436 39 40 528 30 31 90 91 92 93 94 95 96 656 60 61 62 65 66 67 701 7 9 26 27 47 74 812 13 14 62 63 908 9 55 56 57 58 59 60 61 63 95 99 5002 6 30 33 87 91 92 95 96 100 1 225 50 68 71 318 31 33 439 40 41 99 500 3 6 10 18 97 3 693 95 702 954 58 59 60 6013 16 47 189 200 1 36 38 314 17 43 44 47 50 52 53 58 61 63 411 13 14 57 547 49 77 80 610 46 714 18 62 63 65 66 67 808 13 30 31 82 939 45 90 91 7011 37 65 214 16 18 555 57 59 60 611 12 14 17 18 26 27 29 30 37 40 41 44 718 19 844 45 47 7848 929 33 36 42 8048 49 214 37 82 838 40 49 50 53 54 58 60 62 64 66 67 477 83 87 91 94 97 548 52 72 673 79 82 708 25 26 28 30 31 856 91 92 961 9049 50 95 173 83 204 10 42 43 45 46 313 17 19 39 56 73 79 80 491 92 93 539 60 69 70 71 73 78 82 623 25 28 33 40 75 718 72 829 30 31 958 59 10004 10 28 98 101 103 7 35 36 66 69 70 325 29 30 33 37 40 60 88 414 18 19 20 54 60 62 63 64 622 28 72 88 89 91 92 93 95 96 98 99 700 2 5 6 8 827 28 29 30 31 33 34 35 36 57 58 66 905 49 50 51 54 71 77 1172 73 226 66 69 311 46 58 59 69 71 72 91 409 29.

(హాయ్యరుగ్రేడు)

2 వ తరగతి:—319 488 2123 3131 752 55 56 59 62 4352 856 915 16 5008 109 227 527 716 6185 186 81 365 7060 67 8369 73 9770 90 10088 137 957.

150 మాటల టెస్టు

5603 6 18 23.

తెల్గు షార్టుహాండు (లోవరు)

1 వ తరగతి:—1525 26 1611 1898.

2 వ తరగతి:—937 1028 34.

తెలుగు (హాయ్యరు)

2 వ తరగతి:—5595 మాత్రం.

హైదరాబాద్‌లో ఎన్నికల పద్ధతి

ఎన్నికల కమీషనర్ సుకుమారసేన్ వివరణ

సికింద్రాబాదు, జులై 10. రాబోయే ఎన్నికలలో ఏక సభ్య నియోజక వర్గాలుండాలా, బహుసభ్య నియోజక వర్గాలుండాలా అనే విషయమై తీవ్ర అభిప్రాయ భేదాలున్నాయని భారతప్రభుత్వపు ప్రధాన ఎన్నికల కమీషనరు సుకుమారసేన్ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సభలో చెప్పారు. అల్ప సంఖ్యాకులు మాత్రం బహుసభ్య నియోజక వర్గాలే కావాలంటున్నారు. హైదరాబాదు నియోజకవర్గ నిర్ణాయక సంఘం ఒక నెల రోజుల్లో తమ సలహాలను నివేదిస్తుంది. ఆసలహాలను, ప్రభుత్వాభిప్రాయాలను కలిపి ఆలోచిస్తామని సుకుమారసేన్ చెప్పారు.

హైదరాబాదు ఎసెంబ్లీ ఎన్నికల నియోజక వర్గాలను నిర్ణయించటానికై సంస్థానమును 175 భాగాలుగా విభజించాలని, ప్రజాసభ ఎన్నికలకై 25 భాగాలుగా విభజించాలనీ తాము ఆలోచిస్తున్నట్లు, ఎసెంబ్లీలో షెడ్యూల్డు కులస్థులకు ఎన్నిస్థానాలు ప్రత్యేకించాలో ఇంకా నిశ్చయించ లేదనీ, వారి జనాభా లెక్కలను సేకరిస్తున్నామనీ సుకుమారసేన్ చెప్పారు.

ఎసెంబ్లీ నియోజక వర్గాలలో ఒక్కొక్కదానిలో 1, 01, 000 మంది ఉంటారనీ, వీరిలో సగంమంది స్త్రీలుంటారనీ, 4 వేల జనాభాకు రెండు పోలింగు స్థలాలను ఒకటి స్త్రీలకు, ఒకటి పురుషులకు పెట్టాలని, ఆయన చెప్పారు. వికేశాలలో రాయబార వర్గాల్లోగాని, ప్రతినిధి సంఘాలలో గాని, లేక సైన్యంలోగాని ఉన్నవారు పోస్టు ద్వారా తమ ఓట్లు పంపవచ్చును. కాని స్వంతపనులమీద విదేశాల్లో ఉన్నవారు ఆలా పంప వీలులేదు. విచారణలో వున్నవారు ఓటు చెయ్యవచ్చు. కాని జైళ్ళలోని వారు ఓటుచేయ వీలులేదు.

నేన రేపు నాగపూర్ వెడుతున్నాడు.

ప్రజల సహకారమే ప్లానింగు కమిషనుకు విజయం

న్యూఢిల్లీ, జులై 10: ప్లానింగు కమిషను ప్రతినిధి ఒకరు యు. పి. ఐ. ప్రతినిధితో మాట్లాడుతూ, ప్లానింగు కమిషను విజయం అనేక గొప్పస్కీములు తయారుచేయడంపై కాక, కమిషను తయారుచేసే పథకాలను ప్రజలు ఉత్సాహంతో అమలుజరపడంపై ఆధారపడుతుందనీ, ఇండియా నూతన చైనా ప్రభుత్వ విధానాన్ని అనుకరించాలనీ, ఆ ప్రభుత్వం తయారుచేసిన జాతీయ నిర్మాణ పథకాలను ప్రజలు అత్యంత ఉత్సాహంతో అమలు జరుపుకున్నారనీ అన్నాడు.

జయప్రకాశ్ ఉపన్యాసం

అ. భా. పోస్టుమను ఆర్. ఎం. ఎస్. ఉద్యోగులసంఘం సభ 12 తే. సా. 6-30 మెమోరియలు హాలులో జరుగును. శ్రీజయప్రకాశనారాయణగారు, రుపన్యసింతురు. టి ఫ్. రామానుజం గారుఅధ్యక్షత వహింతురు.

కాంగ్రెస్ ఎన్నికల తగాదాలపై కార్యవర్గ చర్చ

(1-వ పేజీ తరువాయి)

వది కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక తేదీలకును సంబంధించియున్నది. నాసిక్ కాంగ్రెస్ పన్నాహములు దాదాపు పూర్తియైనవని ఈ సందర్భమున చెప్పదగును. జులై ఆఖరువారములోనో, ఆగస్టు మొదటి వారములోనో నాసిక్ కాంగ్రెసును జరుపవలెనని మొదట అధిష్ఠాన వర్గమువారు సంకల్పించియుండిరి. కాని పంచాయతీ ఎన్నికలను, నాసిక్ కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికలను జరుపుటలో ఆలస్యము జరుగుటల్లను, పశ్చిమ బెంగాలులో ఎన్నికల తగాదాలవల్లను నాసిక్ కాంగ్రెసు సమావేశము ఆలస్యముగా జరుగునని, సెప్టెంబరు మొదటివారమునకు పూర్వము అవి జరుగు అవకాశము లేదని బాధ్యతగల కాంగ్రెసు వర్గములవారు చెప్పుచున్నారు.

నాసిక్ కాంగ్రెసుకువచ్చు ప్రతినిధుల మొత్తం సంఖ్య 3,260. వీరిలో ప. బెంగాలు ప్రతినిధులు 230, ఆంధ్ర ప్రతినిధులు 193 కాంగ్రెసు సమావేశములోపుగా, ఇకమీదట ఎన్నుకొన బడవలసి యున్నారు.

అధ్యక్ష ఎన్నిక

కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎంతమంది పోటీచేయుదురో యింకను తెలియలేదు. అయినప్పటికి శ్రీ శంకర్ రావ్ దేవ్, ఆచార్య కృపాలనీ, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ గారలు అధ్యక్షపదవికి పోటీచేసెదరని అనుకొనుచున్నారు. రేపు జరుగు కాంగ్రెసు వర్కింగుకమిటీ సభలో ఈ విషయము నిర్ధారణయగును. కాంగ్రెసు అధ్యక్ష ఎన్నిక పోటీలేకుండా జరుగుటకు అధిష్ఠానవర్గము వారు ప్రయత్నించవచ్చునని భావించుచున్నారు. ఢిల్లీ ఒడంబడికను తూర్పు పశ్చిమ బెంగాలులు యిట్లు అమలు చేయుచున్నవో శ్రీ శంకరరావుదేవ్, డాక్టరు ప్రఫుల్లచంద్ర ఘోష్ గారలు కార్యవర్గమువారికి నివేదించెదరు. ఇటీవల వీరు ఆ రాష్ట్రములలో పర్యటించియుండిరి. ప. బెంగాలు, ఆసాములలో తూర్పు బెంగాలు శరణార్థుల స్థితిగతుల విషయమై శ్రీమతి సుచేతాకృపాలనీ, డా॥ ఘోష్ గారలు నివేదించెదరని అనుకొనుచున్నారు. కొరియా పరిస్థితిని గూర్చియు, కొరియా యుద్ధము విషయమై భారతప్రభుత్వ వైఖరి గూర్చియు ప్రధాని పండితె నెహ్రూగారు సభివారికి వివరించి చెప్పవచ్చును.

కాంగ్రెసు సంఘటనకు సంబంధించిన విషయములనుచర్చించుటలో అధిష్ఠానవర్గము వారు కాంగ్రెసువాదులలో పెచ్చుపెరుగుచున్న క్రమశిక్షణా రాహిత్యము నపప్రత్యేక ప్రాముఖ్య మొసంగెదరని విశ్వసింపబడుచున్నది. జాతీయసంస్థను బలపరుచుటకు గాను సభివారు క్రమశిక్షణా రహితముగా వ్యవహరించువారిపై చర్య గైకొనవచ్చును.

ప. బెంగాలు కాంగ్రెస్‌వాదుల రాయబార వర్గము

న్యూఢిల్లీ, జులై 10: ప. బెంగాల్ కాం. పంచాయతీ యెన్నికలలో యేర్పడిన ప్రతిష్టంభన సందర్భమున కాంగ్రెసు అధిష్ఠానవర్గము వారిని కలిసికొనుటకు గాను ముగ్గురితో కూడిన బెంగాల్ కాంగ్రెసు వర్కర్ల రాయబారము నేడిచ్చటికి వచ్చెను. వీరు నేడు కాంగ్రెసు అధ్యక్షుని కలిసికొని యెన్నికలలో జరిగిన అవకతవకల విషయమై దీర్ఘమైన విజ్ఞప్తిని సమర్పించిరి. ఈ యెన్నికలలో ప్రస్తుత ప. బెంగాలు కాంగ్రెసు సంఘమువారు కల్పించిన ఆటంకములనుగూర్చి ఈ మెమొరాండమ్ వివరించుచున్నది. రాయబారవర్గము వారు అధిష్ఠానవర్గమువారి సలహాకోరిరి. ప. బెంగాలులో కాంగ్రెసు శ్రేయస్సుకు గాను తగినచర్య గైకొనవలెనని ప్రార్థించిరి.

మధ్యాహ్న సమయమున రాయబారవర్గము వారు పండితి నెహ్రూగారిని శ్రీ కళావెంకట్రావుగారిని కలిసికొనిరి.

కాంగ్రెస్ అధ్యక్ష పదవి

అలహాబాద్, జులై 10: అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షు పీఠానికి, యు. పి. కాంగ్రెస్ ప్రతినిధులు బాబు పురుషోత్తమదాస్ టాండన్ పేరు ప్రతిపాదించవచ్చునని తెలుస్తున్నది. నాసిక్ కాంగ్రెస్ మహాసభకు వచ్చే ప్రతినిధులలో ఐదింట ఒకవంతు యు. పి. ప్రతినిధులే ఉన్నారు.

టాండన్ ప్రస్తుతం యు. పి. కాంగ్రెస్ సంఘాధ్యక్షుడుగాను, యు. పి. కాంగ్రెస్ శాసనసభ స్పీకర్‌గాను వ్యవహరిస్తున్నారు. (హిందూ)

ఆంధ్రదేశ కాంగ్రెసు ఎన్నికలు

ఢిల్లీకి రాయబారాలు

చెన్నపట్నం, జులై 11: ఆంధ్రదేశ కాంగ్రెసు పంచాయతీ ఎన్నికల సందర్భమున పశ్చిమ గోదావరిలో ఉభయపక్షాలకు చెందిన అల్లూరి సత్యనారాయణరాజు, కొమ్మారెడ్డి సూర్యనారాయణగారలు నిన్న ఢిల్లీ వెళ్లిరి. రేపు జరుగబోవు వర్కింగుకమిటీకి వారివాదములను నివేదించెదరు. ఇవాళ ఉదయం ఆం. రా. కాం. ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డిగారు ఢిల్లీ వెళ్లిరి. ఈరాత్రి కాసు బ్రహ్మానందరెడ్డిగారు వెళ్లుచున్నారు. మంతెన వెంకటరాజుగారు అడివరకే గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ వెళ్లిరి.

రాష్ట్ర కాంగ్రెసువారు శ్రీ ప్రకాశం పంతులుగారిని ఢిల్లీ పంపించవలెననే యత్నములో ఉన్నారు. రాష్ట్ర కాంగ్రెసు పక్షమున ఓటర్ల జాబితాలు సవ్యముగా ఉన్నదీ లేనిదీ పరిశీలించి, ఇతర జిల్లాలవారిని రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించవలెననీ ఇంతవరకూ ఏజాబితా సరిగాలేదనీ తెలుపబడనున్నది. అ. భా. కాంగ్రెసు సర్కులరులకు, భట్టు తీర్పులకు వ్యతిరేకముగా గూడా వర్కింగుకమిటీకి ఒకవర్గంవారు నివేదించెదరు.

ఇంతవరకు జరిగిన ఎన్నికలన్నిటినీ రద్దుచేసి, ఓటర్ల జాబితాలను సరిచూసి, అఖిలభారత కాంగ్రెసు అధ్వర్యమున ఎన్నికలు నిర్వహించవలెనని మరోవర్గమువారు కోరనున్నారని తెలియుచున్నది.

భారత-పాకిస్తాన్ వాణిజ్య ఒప్పందం

1-వ పేజీ తరువాయి

రవాణాచేయటానికి పాకిస్తాన్ ఒప్పందపడ్డది. కాని తీరా జులై 1 వ తేదీవరకు లెక్కచూస్తే ఇండియాకు పాకిస్తాన్‌నుంచి 10 లక్షల మణుగులకన్న సరుకు అందలేదు. అంటే ఇంకా 30 లక్షల మణుగులు అందవలసింది ఉంది. ఈ శేషం ఆగస్టులోగానైనా పాకిస్తాన్ అందజేయుందేమో అడుగుతారని తెలుస్తున్నది. తత్కాలిక ఒడంబడికలో కొత్త వస్తువుల జాబితాలు చేర్చి ఒడంబడికను విస్తృతపరిచే సవకాశం లేదని తోస్తుంది. ఎందుచేతనంటే రెండు దేశాల కరెన్సీ మారకసమస్య మీద ఈ విస్తరణ ఆధారపడి ఉంది.

ఇండియా పాకిస్తాన్ కరెన్సీ మారకం రేటు

బొంబాయి, జులై 10: ఇండియా రూపాయికీ పాకిస్తాన్ రూపాయికీ మధ్య విలువలో తారతమ్యం ఉండటానికి వీలులేదని భారత ప్రభుత్వ ప్రతినిధి అంతర్జాతీయ ద్రవ్యనిధికి విజ్ఞప్తి చేయగలడని తెలుస్తున్నది.

అంతర్జాతీయ ద్రవ్యనిధిలో పాకిస్తాన్ సభ్యురాలుగా చేరింది. ఇతర కరెన్సీలతో తన కరెన్సీమారకం రేట్లను పాకిస్తాన్ సూచించవలసి ఉన్నది. పాకిస్తాన్ ఇవి సూచించిన తర్వాత ద్రవ్యనిధి అధికారులు సభ్యులతో ఈ విషయమై సంప్రతింపులు జరుపుతారు; ఈ దశలో భారత ప్రతినిధి తన వాదాన్నంతా సేకరించి దాఖలు చేయగలడని తెలుస్తున్నది.

మదరాసు ధరలు

మదరాసు, జులై 11:

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సీల్సు టాక్సుతోసహా రు. 76-8-0 పెట్లాబంగారు తులం 116-4-0 మూసబంగారు 113-8-0 సీమనెండి తులం 100 కి (రెడి) 184-0-0 వెండి తులం 1-కి 1-14-0.

వేరుసెనగ: (531 పౌ1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు (మెషీన్ - సీల్సుటాక్సుతో సహా) కోరమాండల్ రు. 205-8-0 కొండేపి రు. 202 వేరుసెనగనూనె ఎక్సు పెల్లర్ (ఏవరేజి) బిలో 8% యఫ్. యఫ్ ఎ. రు. 402, 403 రెడి 2% యఫ్. యఫ్. ఎ. రు. 403-0-0 404-0-0. జులై ఆగస్టు రు. ఆగస్టు రు. 404, 405 సెప్టెంబరు రు. 402-0-0.

బెంగాయనూనె (37 పౌన్లు గల డబ్బా) ఒకటికి క్విలాన్. రు. 38-8-9

ఆముదం

"నరసరావుపేట" 500 పౌన్లుగల బారువ ఒకటికి రు. 290

"తిరుపత్తూర్" రు. 280

పంచదార

"నెల్లికుప్పము"	(2 అందరు)	89-10-8
"మన్‌హారా"	(2 అందరు)	93-0-0
"లోహట్టు"	(2 అందరు)	91-10-6
"వరయా"	(2 అందరు)	91-8-8
"మజెలియా"	(2 అందరు)	రు. 92-0-11

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	83.48
" ముగింపు	వెల	85.35

ప్రకటన

కడపలో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాసపత్రికను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ. వీ. రామకృష్ణశాస్త్రిగారి స్థానే మెయిలుయేజెంటు శ్రీ ఎ. ఎస్. నారాయణరావుగారిని తే 1-7-50 ది నుండి నియమించడమైనది.

కావలెను

చీరాలలో (గుంటూరుజిల్లా) మాఆంధ్ర దైనిక సచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు న్యూసు వండర్లు కావలెను.

మేనేజరు,
ఆంధ్రపత్రిక, టి. టి. మద్రాసు



ఉబ్బసం శాశ్వతంగా తథోముఖం పట్టుతుంది

పురోహిత్ శ్వాసహరి.

ఉబ్బసమును వెంటనేశమన పరిచి చివరకు దానిని కుదుర్చును. ఇది యొక్కటే బాగా వాడిచూడబడిన శాస్త్రీయమగు (డాక్టర్ల) ఔషధము. వరుసగా గత ఐరవై మైనిమిదేండ్ల నుండి పేరుగాంచినది.

పురోహిత్ శ్వాస్‌హరి రు 3-8/- లకు రు. 6-/ లకు రు. 10/- లకు 3 బా. 6 బా. 12 బా ల సీసాలలో మంచి కెమిస్టులవద్దగాని దిగువతెలిపిన మాన్యపాత్రధర్లవద్దగా విదొరకును. డా. పురోహిత్ ఫార్మసీ,

కొల్హాపూర్ (ఎం. ఎస్ ఎం)

పురోహిత శ్వాసహరి

మద్రాసు ఆఫీసు: 5/149 బ్రాడ్వే. మద్రాసు.

కుష్ఠు ★ బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డ్)

గోపాలపురం, (వయా) తణుకు

తూర్పుగోదావరిజిల్లా.

నాణ్యతకు చిహ్నము

శ్రీశక్తి

వనస్పతి

రెండుమార్లు శుద్ధిచేసినది

ఆశోకాను ఉపయోగించుట వలన మీ వంట చిక్కులన్నియు తీరును. పైగా, ఇది పోషణకరమైన దనుటచే మీ కుటుంబము కంతకును మేలుచేయును.

తయారు చేసినవారు

ఈస్టు కోస్టు ఫుడ్ ప్రాడక్ట్సు లిమిటెడ్

తాడేపల్లి: గుంటూరుజిల్లా.

సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

లూయీడ్రేఫస్ అండ్ కంపెనీ లిమిటెడ్

99, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.



అది మంచిది
సేద దీర్చును
చల్లగా నుండును.

ఇప్పుడిగా క
చందనం
గూడ!
పూర్తి పరిమళము
నిర్దుష్టముగా మిళిత
పరుపబడినది.

తయారు చేసినది:
మేట్టూర్ కెమికల్ & యిండస్ట్రియల్ కార్పొరేషన్ లి॥ మేట్టూర్ డాం.
సోల్ సెల్లింగ్ ఏజంట్లు: అలయిడ్ యిండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లి॥
120, ఆర్మీనియన్ వీధి, మద్రాసు 1.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.